



ఆ సహారాబాద బస్టాండులో నిల్చుని, ఎంతసేపటికీ రాని బస్సుకోసం ఎదురు చూస్తున్నది. ఎన్నో బస్సులు వస్తున్నాయి, వెళ్తున్నాయి. కాని తను ఎక్కాల్సిన బస్సు మాత్రం రావడం లేదు. అప్పుడే అరగంట పైన అయ్యింది తనక్కడ నిలబడి. కాని తను ఎక్కాల్సిన బస్సు రావడంలేదు. వచ్చే సూచనా కనిపించలేదు. ఆమెకు విసుగు పుట్టుతున్నది. నడిచి వెళ్ళినా ఈ పాటికి ఇంటికి చేరుకునేది. తనిలా బైలుదేరితే తన వెనకాలే బస్సు వస్తుందేమో? నిమిషాల మీద వెళ్ళిపోయే ప్రయాణం, నడిస్తే గంట పట్టవచ్చు. అందుకే నడవడానికి భయం తనకి. ఆశ నిరాశల మధ్య వూగులాడుతున్నది ఆమె మనసు.

అసలు తన జీవితంలోనే రాసి పెట్టి ఉంది అనుకున్నది లభించక పోవడం. ఆశ నిరాశల మధ్య మనసు కొట్టుమిట్టాడటం. చిన్నప్పుడు ఇరుగు పొరుగు పిల్లల్ని చూసి అసూయపడేది—వాళ్ళెంత అందంగా, ఆరోగ్యంగా బొద్దుగా ఉన్నారో అని. అటువంటి అందం, ఆరోగ్యం తనకి లేనందుకు బాధ, దిగులుతో కృంగిపోయేది.

చిన్నతనంలో తనెప్పుడూ అనారోగ్యంతో బాధ పడుతూ, అమ్మని బాధపెడుతూ పెరిగింది. బాగున్న వస్తువుని మరి కాస్త ఎక్కువ తినే అదృష్టంఉండేది కాదు తనకి. ఏ కాస్త అధికమైనా, అజీర్తి చేసేది,




Interpub/BB/2/80




మదురా సౌత్ ఇండియా కార్పొరేషన్ (ప్రై.) లిమిటెడ్ 68, మూర్ స్ట్రీట్, మద్రాసు 600 001. శ్రీ లక్ష్మి టెక్స్‌టైల్స్ బెసెంట్ రోడ్, గవర్నర్ పేట, విజయవాడ 520 002.

379-TEL

# రెక్షోనా మీ చర్మాన్ని సంరక్షిస్తుంది...





# మృదువుగా మెరిసేలా ఉంచుతుంది

రెక్సోనాలో ఉంది సహజ
సిద్ధమైన నాలుగు
నూనెల సమ్మేళనం—

హపుషా (దేవదారు జాతి), లవంగ పట్ట, లవంగ, సరళం. రెక్సోనాతో స్నానం చెయ్యండి—అది మీ చర్మాన్ని మృదువుగా మెరిసేలా ఉంచుతుంది. మీరెంతో ఇష్టపడే పరిమళాన్ని చర్మంపై నిలిపి గుబాళింపజేసే రెక్సోనా, మీ చర్మ సంరక్షణ కోసం సహజమైన సాధనం.




# రెక్షోనా మీ చర్మ సౌందర్యం కోసం

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-RX.77 2316 TL

ప్రేక్షకుల స్మృతిపథంలో చిరకాలం నిలిచిపోయే రమణీయ



"ఇది ముగిసిన కథ కాదు గీతా! ఈనాడే ప్రారంభం అవుతుంది. ఈ వేళ ఇక్కడ జరిగే ఈ పెళ్ళి మరెవరిదో కాదు. నీదే!"

"అన్నయ్యా!"

"ఎప్పుడో తెలియని చిన్న వయసులో బొమ్మలాట లాగ పెళ్ళి చేసుకుని ఆ నాటి పెళ్ళి కొడుకు కోసం జీవిత పర్యంతం ఎదురుచూస్తూ చేసుకోవడమనేది శుద్ధ పూలిష్!"

"నా మాట విను."

ఈ రసవత్తర మైన సన్నివేశం మూర్తి ఎంటర్ ప్రైసెస్ వారి 'మిస్టర్ రజనీకాంత్' లోనిది. గీతగా కవిత, శ్రీకాంత్‌గా రజనీకాంత్ పాల్గొన్నారు. నిర్మాత శ్రీ గుండు సత్యనారాయణమూర్తి. దర్శకత్వం శ్రీ ఎస్. ఎ దాస్.

## పరోపకారి పాపన్న

రమణి గజపతి బంగళాలోకి వచ్చింది. రమణి రాకని చూచిన గజపతి నిర్ఘాంతపోయాడు.

"బాబుగారూ!"

"రమణీ! నాలుగు రోజులు ఆగి ఉంటే నేనే వచ్చేవాణ్ణిగా".

"చేసిన పాపం కప్పి పుచ్చుకునే సమయం దాటి పోయింది బాబూ. ఇంకా అక్కడ పడి వుండటం నా వల్ల కాలేదు. కాకుల్లా పొడిచే పూరి వాళ్ళకు".

"ఏం సమాధానం చెప్పావ్?"

"నిజం ఎలా చెప్పగలను బాబూ? తమ జమీందారీ పరువుకు, ప్రతిష్ఠకు భంగం కలిగించొద్దని తమరు ఎప్పటి కప్పుడు చెబుతున్న మాటలు నేను మరిచి పోలేదు బాబూ."


"మంచిపని చేశావ్ రమణీ! ఆ. నీకు కావలసినంత డబ్బిస్తాను. ఎక్కడికైనా వెళ్ళి పో. ఎవరైనా అడిగితే, ఎవరో మోసం చేశారని కట్టుకథ చెప్పు. నేను మాత్రం ఇదివరకట్లాగే వచ్చి నిన్ను మనకు పుట్టబోయే బిడ్డనూ చూసి వస్తుంటాను."

"బాబూ! ఏమిటి బాబూ! మీ రనేది. డబ్బిచ్చి నను వెళ్ళగొడతారా బాబూ! ఇన్నాళ్ళు నన్ను నమ్మించి ఇప్పుడిలా మోసం చేస్తారా?"


"ఆ! అది కాదు రమణీ!"

"అర్థమైంది బాబూ! మిద్దె మీది మహారాజు మీరు. పూరి గుడిసెలోని పిచ్చిదాన్ని నేను. మీతో సమానంగా మిద్దె మీద నిలబడాలని కాదు. బాబూ నే నొచ్చింది కనీసం మీ ఇంట్లో పని మనిషిగా నైనా ఉండ నిచ్చి మీ పాదాల దగ్గర నా కింత చోటిస్తారని కొండంత ఆశతో వచ్చాను. వద్దు బాబూ. నా ఆశ నిరాశ చేయొద్దు. నా బతుకు బజారు పాలు చేసి నన్ను నలుగుర్లో నవ్వుల పాలు చెయ్యొద్దు."

ఈ సన్నివేశం తిరుమల నాగూర్ కంబైన్స్ వారి 'పరోపకారి పాపన్న' లోనిది. సమర్పణ శ్రీ కె. ఎస్. మస్తాన్. నిర్మాతలు శ్రీ వి. కృష్ణయ్య, శ్రీ యస్. నాగరాజు. ఇందులో గజపతిగా వంకాయల, రమణిగా కె. విజయ పాల్గొన్నారు. స్క్రీన్ ప్లే, దర్శకత్వం శ్రీ డి. యస్. ప్రకాశరావు.



ప్రకృతి రహస్యం కనుగొనబడింది!




## ఇది సహజంగా, మృదువుగా మీ వంటి చాయను పెంపొందిస్తుంది

ఫెయిర్ అండ్ లవ్‌లీలో గల ఒక ప్రత్యేకమైన పదార్థం చర్మం లోపల పనిచేస్తుంది. అదీ సహజంగా, మృదువుగా, సురక్షితంగా. అంతేకాదు, ఫెయిర్ అండ్ లవ్‌లీ మీ చర్మాన్ని బయట నుంచి కూడా సంరక్షిస్తుంది. దీనిలోని సూర్య కిరణాలను పడబోసే పదార్థాల మిశ్రమం, మీ చర్మం ఎండవల్ల నల్లబడకుండా కాపాడుతుంది. అయినప్పటికీ సూర్య కిరణాలలోని ఆరోగ్యమంతటినీ మీరు పూర్తిగా పొందగలుగుతారు. ఫెయిర్ అండ్ లవ్‌లీని రోజూ గనక వాడితే, 6 వారాలలో మీ శరీర చాయను ఇతరులు మెచ్చేలాగ ఎర్రబరుస్తుంది.




**ఫెయిర్ అండ్ లవ్‌లీ** నల్లని చర్మాన్ని ఎర్ర బరచడం కోసం సున్నితమైన తీరు

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-FALVO. 10-203 TL

''అంతే!''

''ఆల్‌రైట్. పద నేనొచ్చి కొనిస్తాను''

''రాతయ్యా! మీ కిక్కడ బోలెడు పనులు. డబ్బిస్తే నేనూ, ఉమా వెళ్ళి కొనుక్కుంటాం.''

''ఉమా! అదెవరు?''

''నా ఫ్రెండ్ రాతయ్యా!''

''బాయ్ ఫ్రెండ్ కాదు కదా?''

''ఛీ అది నా క్లాస్‌మేట్. నా కంటే రెండేళ్ళు పెద్ద. అయినా ఇద్దరం ఒకే క్లాసు.''

''అర్థమయింది.''

రంగయ్య రాతగా నూతన్‌ప్రసాద్, కవితగా దీప పాల్గొన్న ఈ సన్నివేశం కౌముది ఆర్ట్స్ వారి 'రాతయ్య ప్రేమ లీలలు' చిత్రంలోనిది. దర్శకత్వం శ్రీ బి. వి. ప్రసాద్. నిర్మాత శ్రీ ఎం. ఎస్. రెడ్డి. రచన శ్రీ మల్లెమాల.

## రక్త బంధం

''అమ్మా! చెల్లాయ్!''

''ఏమిటి బాబూ! ఏమిటా హడావుడి?''

''అమ్మా! నీ పూజలు, నా ప్రయత్నాలు ఫలించాయమ్మా!''

''అంటే నీకు?''

''ఎస్. ఐ. ఉద్యోగం వచ్చి ఉంటుంది.''

''అవునా అన్నయ్యా?''

''ఆ మరేమనుకున్నావ్ మీ అన్నయ్యంటే?''



'మిస్టర్ రజనీకాంత్'లో కవిత

''భగవంతుడా! ఎన్నాళ్ళకు నా మొర విన్నావయ్యా!

''అవునయ్యా! నోరు తెరువు''

''వడపప్పా!''

''ఇప్పటికి వడపప్పే! పెళ్ళికి పానకం పోస్తారే!''

శ్రీ శీరం లక్ష్మణరావు సమర్పించే రీకో ఫిలిమ్స్ వారి 'రక్తబంధం' వర్ణచిత్రం లోనిది ఈ సన్నివేశం. ఇందులో తిలక్‌గా చిరంజీవి, పార్వతమ్మగా పుష్పలత, మల్లిగా రోజారమణి, భారతిగా సుమిత్ర నటించారు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం శ్రీ ఆలూరి రవి. మాటలు శ్రీ మోదుకూరి జాన్సన్. నిర్మాతలు శ్రీ ఎస్. విజయలక్ష్మి, శ్రీ పి. ఎస్. కృష్ణ

## మిష్టర్ రజనీకాంత్

''ఏంటన్నయ్యా ఇది. పెళ్ళి మండపానికి తీసుకొచ్చావే!''

''గీతా! నాకు బాగా కావలసిన వాళ్ళకి పెళ్ళి. అందుకే తీసుకొచ్చాను''.

''కావలసిన వాళ్ళంటే?''

''ఆ! ఇంత దూరం వచ్చాక, పెళ్ళికి వెళ్ళకపోతే బాగుండదు. ముహూర్తం చూసుకుని తరవాత పిక్నిక్‌కి వెళదాం''


''ఎందుకు?''

''నీ బతుకు తలుపు తీయాలా?''

''నువ్వనేది నా కర్థం కావడం లేదు.''

''అర్థమయ్యేట్టు చెబుతాను. నీ పెళ్ళి నేను కళ్ళ నిండుగా చూసి సంతోషించాలి.''

''చక్కగా అన్నావన్నయ్యా. ఎవరిదో పెళ్ళికి నన్ను తీసుకొచ్చి నా పెళ్ళి విషయం మాట్లాడుతున్నావే అన్నయ్యా! నాది ఎప్పుడో ముగిసిపోయిన కథ అన్నయ్యా!''



# సూపర్ రిన్‌తో తళతళలాడే తెలుపు



## మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే తెలుపు

మీ బట్టలకు కళ్లు తిప్పుకోలేనంత తెల్లదనం—క్రమం తప్పకుండా సూపర్ రిన్‌తో ఉతికితే వాటి తెల్లదనం అద్వితీయం. మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే మరింత తెల్లటి తెలుపునిస్తుంది సూపర్ రిన్. ఎందుకంటే, సూపర్ రిన్‌లో తెలుపు చేసే శక్తి ఎక్కువ.




దీని తెలుపు చేసే శక్తిని మీకు మీరే
ఋజువు చేసుకోండి :

మరే ఇతర డిటర్జంట్ బార్‌తోనైనా ఉతికినది



సూపర్ రిన్‌తో ఉతికినది

సూపర్
రిన్‌లో తెలుపు చేసే శక్తి
ఎక్కువ

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పాదన.

లింటాస్-RIN. 40-2316 TL

## చుట్టాలున్నారు జాగ్రత్త

"ఏమిటండీ! ఆ ముసలాయన అలా నోటి కొచ్చినట్లు తిడుతుంటే బెల్లంకొట్టిన రాయిలా వూరుకుంటారేం?"

"దూషణ భూషణ తిరస్కారాలు శరీరానికే కాని ఆత్మకు అంటవే పిచ్చిదానా! కార్యం సాధించాలంటే సిగ్గు శరాలు విసర్జించి చేసే పని చల్లగా, మెల్లగా."

"అన్నీ తరవాత చేద్దురు కాని ముందు నా తమ్ముడిని ఒకఇంటి వాడిని చెయ్యండి. వనజ నిచ్చి చేస్తే ఈ ఇంటికి యజమాని అవుతాడు. అప్పుడు ఆ ముసలాడిని మూడు చెరువుల నీళ్ళు తాగించవచ్చు."

"అవును మామయ్యా! వనజను నా కిచ్చి పెళ్ళి చేసి ఈ ఆస్తి పెత్తనం నా చేతి కిస్తే చూసుకో మామయ్యా! టవున్ సెంటర్లో నీకు శిలా విగ్రహం వేయించి ఏటేటా నీ వర్ధంతి బ్రహ్మాండంగా జరిపిస్తా."

"వర్ధంతా! అంటే ఏమిట్రా?"

"పుట్టిన రోజు మామయ్యా."

"అది జయంతిరా! నా తండ్రీ వర్ధంతి అంటే చచ్చిన రోజురా!"

"పోనీ అదే చేయిస్తాను. ముందు మా పెళ్ళి జరిపించు."

"ఆ పిల్ల నా మాటకూడా వినటం లేదురా. ఆ తంటా లేవో నువ్వు పడు."

"వాడేం పడతాడండి. పెళ్ళి మనం చెయ్యాలి కాని."

"అది పాత కాలం. మన పెళ్ళంటే నువ్వు వంచిన తల ఎత్తకుండా దేశవాళి గేదెలాగ మెడకాయ చాపావు. పలుపు కట్టినట్టు నీ మెళ్ళోతాళికట్టేశాను. ఇప్పుడు కాలం మారింది. ఈ కాలపు ఆడపిల్లలకు ఏవో ప్రేమలూ గీమలూ అని ఏడుస్తాయ్."

రసవత్తరమైన ఈ సన్నివేశం శ్రీ ఎం. బాలయ్య సమర్పించు అమృతా ఫిలిమ్స్ వారి 'చుట్టాలున్నారు జాగ్రత్త' వర్ణ చిత్రంలోనిది. ఇందులో కాంతంగా సూర్యకాంతం, సుబ్బారాయుడుగా రావు గోపాలరావు, ఏంబ్రదంగా నూతన్ ప్రసాద్ నటించారు. దర్శకత్వం శ్రీ బి. వి. ప్రసాద్. మాటలు శ్రీ డి. వి. నరసరాజు. నిర్మాతలు శ్రీ అలపర్తి సూర్యనారాయణ, శ్రీ మన్నవ వెంకట్రావు.



'కేటుగాడు'లో సీమ

"ఎంత మాటన్నావ్ రాజా!"

"చెప్పు. నీకూ, ఆ దివాకర్‌కు ఏమిటి సంబంధం? నువ్వెందు కిక్కడికి వచ్చావ్?"

"నిజమే చెబుతున్నాను రాజా! నిన్ను కాపాడుకోవాలని. మా నాన్నకుకూడా తెలీకుండా నీ కోసం ఇక్కడికి వచ్చాను. పద రాజా! ముందు ఇండియా వెళ్ళి పోదాం."

## సింగపూర్‌లో కిలాడీలు

ఏకాంతంగా ఆలోచిస్తూ కూర్చున్న రాజాని తార కలుసుకుంది.

"రాజా! రాజా!"

"ఎందు కేడుస్తున్నావ్ తారా! నే నింకా చావలేదనేగా!"

"ఎందుకు వెళ్ళాలి?"

"నువ్విక్కడుంటే నీ ప్రాణాలకే అపాయం! మా నాన్న, దివాకరూ కలిసి నీ ప్రాణాలు తియ్యాలని ప్లాను వేశారు."

"నీకు తెలియదు తారా! నేనొక వ్యక్తి ప్రాణాలు తియ్యాలనే మీ నాన్న నన్నిక్కడకు పంపాడు."

"శివరాజునేగా?"

రాజాగా విష్ణువర్ధన్, తారగా కన్నడ మంజుల పాల్గొన్న ఈ సన్నివేశం తరంగిణి మూవీస్ వారి 'సింగపూర్‌లో కిలాడీలు' స్కోప్—వర్ణచిత్రంలోనిది. దర్శకత్వం శ్రీ పి. వి రాజేంద్రన్ సంగీతం శ్రీరాజన్—నాగేంద్ర. నిర్మాతలు శ్రీ పి. శేషయ్య, శ్రీ విక్టర్, శ్రీ శివాజీరావు, శ్రీ బి. మన్మధరావు. శ్రీ పి. వెంక రెడ్డి.

## తాతయ్య ప్రేమలీలలు

రంగయ్య తాత టేబిల్ ముందు కూర్చుని ఫైల్సు చూసుకుంటున్నాడు. స్ప్రింగుడోర్ తీసుకుని ఇశశికళ లోనికి వచ్చింది.

"ఏమిటి? హటాత్తుగా వూడి పడ్డావ్?"

"పడ్డానా? ఎక్కడా? నిలుచునే వున్నాను."

"మాటలు బాగా నేర్చావ్"

"లేదు తాతయ్యా! మీరు పాకెట్‌మనీ కట్ చేశాక అవికూడా కరువై పోయాయి"

"లిస్టు తయారు చెయ్యడానికి పది రోజులు పట్టింది. ఇవ్వండి. ఇవ్వండి."

"ఉండు చూడనీ. ఇదేమిటి? బట్టలు కొనడానికి వెయ్యి రూపాయలా?"

"వచ్చే వారం కాలేజీలో ఫంక్షనుంది. అందరూ మంచి డ్రెస్ వేసుకు వస్తారు."

"అందరికంటే మంచి డ్రెస్సు నువ్వేసుకోవాలి—అంతేగా!"



'చుట్టాలున్నారు జాగ్రత్త'లో కృష్ణ, శ్రీదేవి



శింగార్ టర్మరిక్
బ్యూటీ క్రీమ్
నికార్సయిన పసుపు,
అసలైన కుంకుమపువ్వు,
తీరైన చందనం, అంటే మీ రూపాన్ని
అలరించి, అందంగా తీర్చిదిద్దే ప్రకృతి
సహజమైన సౌందర్య సాధనం...
శింగార్ - సున్నితమైన, జాలువారే
సుగంధం గల శింగార్ క్రీమ్‌ని మెల్లమెల్లగా
ముఖంపై రాసుకోండి, అలుముకోండి – యిది మీ
చర్మంలో కలిసి ఒకటైపోయి, మీ ముఖంపైన ఆ
పసిదనపు పసిడి నునుపుదనాన్ని వికసింపచేస్తుంది.
శింగార్, మీ చర్మ సంరక్షణకోసం,
సంప్రదాయమైన ఆయుర్వేదపు
సౌందర్య సూత్రం-ఫార్ములా.
శింగార్ - అసలైన పసుపు
వుండటంవల్ల ఎంతో మృదువైనది.
అది మీ చర్మాన్ని వికసింపజేస్తూ,
దానికి ఉజ్వల కాంతిని తెస్తుంది.
శింగార్ - కుంకుమపువ్వు కలిపిన
చందనంలోని లక్షణం, రోమ
రంధ్రాల్లోని మట్టిని బయటకు తీసేసి,
వాటిని మూసేసి వుంచుతుంది;
మొటిమలు, నల్లటి మచ్చలు
రాకుండాచేసి, మచ్చలేనట్టి
రూపాన్నిస్తుంది.
Shingar
Turmeric
BEAUTY CREAM
Shingar
స్వచ్ఛమైన, సున్నితమై, ప్రకృతి సహజమైనది.
TRIKAYA.PR.1.TEL

మనసులూ, మార్గాలు వేరు. ఎప్పుడైతే నిత్యనూతన కాంతులు లోపిస్తాయో, అప్పుడే స్నేహం పల్చబారి అలవాటైన పరిచయంగా మారి, వాడిపోవారంభిస్తుంది. కాగా, నేను చెప్పినది 'నిజమైన ప్రేమ నాలుగేళ్ళు కాదు. నలభై ఏళ్ళయినా ఆగగలదు' అన్న ప్రశ్నకు సమాధానంగా 'అది పుస్తకాల్లో కాని జీవితాల్లో కాదు' అన్నాను. నేను చెప్పేవది 'ప్రేమ' గురించి. మీరు చెబుతున్నది 'స్నేహం' గురించి! 'ప్రేమ' లో కన్నీళ్ళు ఉంటాయి. 'స్నేహం'లో ఉండేదెప్పుడూ చంద్రకాంతులే!

## ఆర్ ఎమ్ ఆర్ , హౌరా

"ఆహార పదార్థాలలో కల్తీ, ప్రాణాలను రక్షించే మందులలో కల్తీ, అన్నిటికంటె ఎక్కువగా రాజకీయ పార్టీలలో కల్తీ—చివరకు ప్రజలను సుస్థిర మార్గాన తీసుకు పోవలసిన ప్రభుత్వమే కల్తీ అయినప్పుడు సామాన్య ప్రజలను ఎవరు రక్షించగలరు?"...— 'అడవి పక్షులకెవ్వ డాహార మిచ్చెను మృగజాతి కెవ్వడు మేతబెట్టె.'"

## హెచ్. ఎన్. కె , వరంగల్లు

"నాకు ముగ్గురు పిల్లలు. మావారు చాలా మంచివారు. నేనెలా అంటే అలా చూస్తారు నన్నూ, పిల్లల్నీ! ఒక ఆడపిల్లని, ఒక మగపిల్లవాడిని నాకు దూరంగా అత్తగారి దగ్గర చదువులకు ఉంచారు. ఒక్క మూడవ పిల్లవాడే నా దగ్గర ఉంటున్నాడు. చదువుకుంటున్నాడు. నన్ను పెండ్లి చేసుకున్న మావారు ఇన్ని సంవత్సరాల నుండి నేను చెప్పినట్టే వినేవారు. అంటే, ఇప్పుడు వినడంలేదని కాదు. వింటూనే ఉన్నారు. కాని, నాకే ఏదో అశాంతి, ఎందరో దేవుళ్ళకు దణ్ణాలు పెట్టుకుంటున్నాను..."—మీ అశాంతికి హేతువు చేతి నిండా పని లేకపోవడం, ఆపైన జీవితానికొక గమ్యమంటూ ఏర్పరచుకోకపోవడం! ముగ్గురు పిల్లల తల్లిగా మీ సుఖశాంతులు పిల్లల విద్యాబుద్ధులను, దాంపత్యానురాగంలోను ఉన్నాయి. దేవుళ్ళేమీ చేయలేరు. మీకున్నదానిలో తృప్తి పడుతూ, కోపతాపాలుగాక చిరునవ్వులే మంగళ తోరణాలని గ్రహించడంలో మనశ్శాంతి ఉంది. అసంతృప్తి నుంచి పెంచుకునే అశాంతి ఆరోగ్య దాయకం కాదు.

## పి వి. ఆర్ , అహమ్మదాబాద్

"చికాగోలోని ఓ హేర్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో 25 మే 79న జరిగిన విమాన ప్రమాదంలో మరణించింది మొత్తం 271. మీరన్నట్లు 273 కాదు. ."—ఆ ఇద్దరి విషయంలో నేను చదివిన సమాచారంలో పొరబాటు ఉండి ఉండవచ్చు. లేదా, నేను పొరబడి ఉండవచ్చు. పోతే, 1977 మార్చి 27నాటి కానరీదీవుల విమానప్రమాదంలోని మృతుల సంఖ్య 567 అని మీరు ఒప్పుకున్నారు. కాగా, రెండూ ఒకేసారి 'టేకాఫ్ చేస్తూంటే గుద్దుకున్నా' యన్నారు. కాదూ, ఒకటి 'లాండ్' అవుతున్నది. మరొకటి 'టేకాఫ్' చేస్తున్నది. సామాన్యంగా అయితే ఈ విషయం చెప్పను గాని, విమానశాఖలోని వారు గనకా, నా పొరబాటు చూపారు గనకా, మీ పొరబాటు చెప్పాలనిపించింది.

## జి ఎ , తటివర్తి

"నేను ప్రభ వీక్లీ పావలా ఖరీదు దగ్గర నుండి చదువుతున్నాను. మీరంటే నాకెంతో ఇష్టం. నేను ఎన్నోసార్లు నా సమస్యలు వ్రాద్దామను కుంటాను గాని మీ జవాబులతో నా సమస్యలకు పరిష్కారం కనిపిస్తూ ఉంటుంది. అవే తిరిగి తిరిగి చదువుకుంటాను. స్త్రీలకు ఎంతో ఓర్పూ, నేర్పూ ఉండాలంటారు. గానీ పురుషుని అహంకారానికి స్త్రీ బలికావల్సిందేనా?"— ఓర్పూ, నేర్పూ స్త్రీపురుష లిరువురికీ కావాలంటాను. ఉండా లంటాను. పురుషులు స్త్రీలని హింసించడం, స్త్రీలు పురుషు లని హింసించడం— స్త్రీపురుష సహజ వ్యత్యాసంవల్ల—వారివారి స్వభావాన్ని బట్టి ఉంటుంది. ఆ స్వభావాలలో మార్పు వచ్చి, హింసా విధానం మారాలి ఇద్దరిలోనూ. హింసాప్రవృత్తి ప్రతిహింసను ప్రకోపింప జేస్తుంది. స్త్రీ పురుష లిరువురూ వారివారి స్వభావన్యాయాలకు వశులే తప్ప ఎవరు ఎవరికీ బానిసలు కావడం లేదు. ★



MCA-PDP-62-Tel



మాసిపోని
ఆ ఆనందపు క్షణాల్ని
పదిలపర్చుకోండి-
ఆగ్ఫా క్లిక్‌తో-
CLICK III
CLICK IV
ఇంక పిక్నిక్‌లూ, పార్టీలు, పుట్టిన
రోజ పండగలూ, విలాస
యాత్రలూ, వీటి సరదా అంతా మీరు అలా
టక్కున మీ సొంతం చేసుకోండి. అదీ మీరు
ఊహించ లేనంత తక్కువ ఖర్చుతో. పదిల పరుచుకున్న
ఈ సరదా అంతా మాటిమాటికి మీదే మరి—యిది
సాధ్యం కేవలం 'క్లిక్'తో. అందుకే 'క్లిక్'ని దగ్గరుంచుకోండి
వీలుగా. మీ దగ్గరలోవున్న ఆగ్ఫా డీలర్ దగ్గరకు వెళ్ళండిక.
అలాచూసి ఇలా ఫోటోతీసే కెమేరా
తిస్త్రిబ్యూటర్లు:
ఆగ్ఫా-గేవార్ట్ ఇండియా లిమిటెడ్
రిజిష్టర్డ్ ఆఫీసు: మర్చంట్ ఛేంబర్స్,
41, న్యూ మెరైన్ లైన్స్, బొంబాయి-400 020
క్లిక్ III మరియు క్లిక్ IV
SIMOES/AG/6/79 TEL
® ఆగ్ఫా-గెవార్ట్, ఏంటివర్ప్/లివర్‌కుశెన్ వారి రిజిష్టర్డ్ ట్రేడ్‌మార్క్‌లు.

# భక్తివిశ్వాసంతో మహాద్భుత ఆవిర్భావము



పూర్వం ఒక సాలెపిల్ల ఏరోజుకారోజు తాను వడికిన నూలు అమ్ముకొని నిత్యజీవితాన్ని గడుపుకుంటూంది. ఆమె నూలు వడికేటప్పుడు జ్ఞానసంపన్నుడైన వైతాళికుడొకడు ప్రతిరోజూ జయదేవుని అష్టపదులను కర్ణశ్రావ్యంగా పాడటం విని దివ్యానందానుభూతిని పొందుతూ ముగ్ధభక్తిభావంతో ఆ పాటలనే పాడుతూండేది. శ్రీకృష్ణుడు దుంటరిబాలుని వేషంలో ప్రతిదినమూ ఆమెవద్దకువచ్చి వడికిన నూలుప్రోగులను త్రెంపి తంతువులనులాగి ఆమెకు ఇబ్బందులను కలిగించేవాడు.

ఆ సాలెపడుచు దివ్యానురాగంతో ఆనందిస్తూ కృష్ణునితో ఆడుకొనేది. సాయంకాలానికి మిగిలిన నూలుని సేకరించుకొని మంచిధరకిట్టించుకొని ఆనందంగా, తృప్తికరంగా రోజులు గడుపుతూండేది. ఒకనాడు వైతాళికుడు ఆమెవద్ద తెగిపోయిననూలు ప్రోగులప్రోగును చూచి కారణమడిగినప్పుడు—

"ఓ ఇది నా చిన్ని చిలిపికృష్ణునిచేష్ట" అని నవ్వుతూ ఆ పిల్ల జవాబిచ్చింది. వైతాళికుడు ఆశ్చర్యంతో "కృష్ణుడా! ఇంతవరకూ నాకు కన్పించని కృష్ణుడు నీకు దర్శనం ఇవ్వడం అసంభవం. నేను నమ్మను. నిజమైతే నాకిప్పుడు ఆ కృష్ణుని చూపించు" అంటాడు.

శ్రీకృష్ణుని భక్తి ప్రేమలతో ప్రశంసించి వైతాళికునికి ప్రత్యక్షము కమ్మని వేడుకొనగా ఆ ముసలి వైతాళికునియందలి అవిశ్వాసము అజ్ఞానము మటుమాయమయ్యాయి. భక్తివిశ్వాసంతో దివ్యానుభూతమగు అద్భుతాలు జరుగక మానవని అతడు గ్రహిస్తాడు.

— జయదేవుని అష్టపదివ్యాఖ్య

భక్తిరసపూరితమైన మహాకావ్యాలలో స్తుతులు స్తోత్రాలు మానవ విశ్వాసాన్ని ప్రకటిస్తున్నాయి— సహృదయతను పెంపొందిస్తున్నాయి. గౌరవాన్ని వృద్ధిచేసి సౌభాగ్యాన్నిసర్వతోముఖమైన ఆర్జవాన్ని ఇతోధికం చేస్తున్నాయి.

మా సాంప్రదాయసిద్ధమగు బట్టలలో విశ్వాసమే పడుగుపేకలు

**లక్ష్మి మిల్స్**
**కంపెనీ లిమిటెడ్**
**కోయంబత్తూరు.**

మహాకావ్యాలలో వస్త్రాలు-7

# పరిపూర్ణ



ADWAVE LM 1238 TEL

# జవాబులు

## మాలతీ చందూర్

### పి. వి. జి , ఖమ్మం

"ఆత్మ ఉన్నదా, లేదా? కొందరు ఉన్నదని అంటూంటారు కదా! నేను లేదని అంటూంటే ఉన్నదనీ — దానిని పాశ్చాత్య దేశాలలో శాస్త్రవేత్తలు ఫొటో తీశారని అంటున్నాడు నా మిత్రుడు..."—అది అబద్ధం. ఆత్మను ఫొటో తీశాననే మనిషి అబద్ధాలకోరు. ఫొటో అధి భౌతికం. ఆత్మ ఆధ్యాత్మికం. కనబడనిది ఎలా కనిపిస్తుంది? గాలిని ఎవరైనా చూడగలరా? ఫొటో తీయగలరా? మానవ మేధ అనేక ఇంద్రజాల మహేంద్రజాలాలు చేస్తుంది. 'ఆత్మవత్సర్వ భూతాని' లోని ఆత్మ, ఫొటో తీయబడే ఆత్మ ఒకటి కావు. ఆత్మ అనే సూక్ష్మ పదార్థం లేకపోతే, ఈ స్థూలశరీరగతులకు అర్థం చెప్పుకోవడం క్లిష్టమయింది ప్రాచీనులకు!

### కె. ఎమ్. ఎమ్ , ఖరగ్‌పూర్

"మొన్న ఇందిరా—ఇండియా, నిన్న దేశాయ్—దేశ్, నేడు చరన్—శరణ్. మరి రేపు?"— 'రేపు మనదే' (టుమారో ఈజ అవర్స్) అని స్వాతంత్ర్యం రాక పూర్వం అన్నాడు అహమ్మద్ అబ్బాస్. 'రేపు నునది కాదు' అని ఆయన సైతం ఒప్పుకోక తప్పదిప్పుడు!

### వి. ఆర్. ఎన్ , విశాఖ 18

"మీ జవాబులు ఎన్నో సంవత్సరాలుగా చదువుతున్నాను. ఒక్కొక్క జవాబు ఒక్కొక్క ఆణిముత్యం. కొందరిని ఓదారుస్తారు. కొందరిని అభిమానిస్తారు. కొందరిని చీవాట్లు వేస్తారు. ఆప్యాయత చూపుతూ ఉంటారు. మీ వనంలో మిమ్మల్ని పలకరించిన ప్రతి ఒక్కరికీ వారికి తగిన విధముగా జవాబు వ్రాస్తూ, వారి మనస్సులని వికసింపజేస్తారు.."—నా మాటలకంటే నేను చెప్పగల అవకాశం ఎన్నో రెట్లు పెద్దదీ, గొప్పదీను!

"ఇరవై సంవత్సరాల క్రితం మాతో పెనవేసుకున్న ప్రేమో, స్నేహమో, అనుబంధమో, ఇష్టమో, ఈనాటి వరకు నిత్యనూతనంగా కనిపిస్తుంది. 20 సం.ల క్రితం ఆమె 18, నేను 24—ఇద్దరం అవివాహితులం."—అందులో ఆశ్చర్యమేమీ లేదే. ఇప్పుడిద్దరికీ వేరే పెళ్ళిళ్ళయాయి. ఎవరి సంసారం వారిది, ఎవరి వారిధి వారిది. అయినప్పటికీ స్నేహ పరిమళం మనసున గుబాళిస్తుంది.

"ఏనాడూ హద్దు మీరని మా స్నేహానికి ఎటువంటి ఆటంకము కలుగలేదు."—మనసులో మాట చెప్పుకోవడమనే స్నేహ బాంధవ్యంతో హద్దు మీరడమన్న ప్రసక్తి లేదు.నక్షత్రాలు ఢీకొంటే రెండూ మండిపోవూ?


"ఆమె కొన్ని ఇబ్బందులలో ఉండి, రెండు వేల రూపాయలు ఆమె పి.ఎఫ్. నుండి డ్రా చేసుకుంటున్నట్టు లెటరు వ్రాసింది..."—ఆ రెండు వేలూ మీకేదో అవసరమని మీరు వ్రాశారు. ఆమె వెంటనే తన అవసరం వాయిదా వేసి, మీకు పంపింది. ఇది మీ అల్పత్వానికీ,ఆమె ఔదార్యానికి తార్కాణమేగాని స్నేహానికి కొలమానం కాదు. తర్వాత మీరు బాధపడి ఉండవచ్చుగాని ఇటువంటి పరీక్ష పెట్టడం మీ స్నేహలతకు చీడపురుగు అని మీకెందువల్ల తట్టలేదు?

"నేను వాళ్ళ ఇంటికి వెళ్ళితే ఆమె,ఆమె భర్త, తల్లిదండ్రులు, పిల్లలు ఎంతో ఆప్యాయతతో పలకరిస్తారు. పిల్లలు నన్ను వదలరు.వాళ్ళ మధ్య ఉన్నంతసేపూ మనస్సు ఎంతో సంతోషంగా ఉంటుంది.కాని, ఆమె, ఆమె భర్త మా ఇంటికి వచ్చినప్పుడు, వాళ్ళు చూపినంత ఆదరణ, ప్రేమ వాళ్ళకు లభించలేదనిపిస్తుంది. నా భార్య వాళ్ళ మధ్య అదోరకంగా ఉండడం జరిగింది."—ఈమెకు తనదైనదేదో పోతుందని భయం. వారికి అటువంటి భయమూ లేదు. అలాటి భయానికి ఆస్కారమూ లేదు. ఆమె భర్త ఉన్నతుడూ, తన భార్య ఏమిటో తెలిసినవాడూ గనకనే మీకా ఇల్లు ఒక స్నేహ కుటీరమయింది.

"నా భార్య మనస్సుని నొప్పించడానికి ఇష్టంలేక వాళ్ళను తర్వాత ఎన్నడూ ఇంటికి ఆహ్వానించలేదు."—భార్య గురించి కాదు. ఈ మైత్రీలత నేల రాలుతుందేమోనని భయం.

"మేము పెంచుకున్న స్నేహం, ఇష్టం మొదటి రోజుల్లో ఏవిధంగా ఉందో ఇరవై సంవత్సరాల తర్వాత కూడా అంత నిత్యనూతనంగా ఉంది..."—ఆనాటి తలపులూ, భావాలు వేరు. ఈనాటి


ఆస్ప్రో రెట్టింపు వేగంతో బాధ నివారిస్తుంది.
నిజం! రెట్టింపు వేగంగా!




మైక్రొఫైన్‌డ్ ఆస్ప్రో తలనొప్పి. ఒళ్ళు నొప్పులు. పళ్ళనొప్పులు, జలుబు మరియు ఫ్లూలనుండి ఉపశమనమునిస్తుంది.

పెద్దవారికి మోతాదు 2 మాత్రలు

మైక్రొఫైన్‌డ్
ఆస్ప్రో
Nicholas

ఎందుకంటే ఆస్ప్రో ఒక్కటే మైక్రొఫైన్‌డ్ చేయబడింది.

Sista's-NIA-506A/77 Tel


చిగురుటాకులాంటి సున్నితమైన లక్ష్మి
సౌందర్యానికి నిరంతరం తోడు లక్స్.
చిగురుటాకుమల్లె ఆ సున్నితమైన రూపం, ఆ అందం లక్ష్మికి సొంతం.
ఆమె చర్మసౌందర్యానికి లక్స్ తోడు —
"ఒక్క లక్స్ మాత్రమే నా సౌందర్యాన్ని అలా మృదువుగా,
అందంగా ఉంచేది" అని లక్ష్మి అంటూనే ఉంటుంది.
LUX
PINK
HLL-553
శుద్ధమైన, సౌమ్యమైన లక్స్ —
సినిమా తారలకు సౌందర్యాన్నిచ్చే సబ్బు
హిందుస్తాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పాదన.

# ప్రమదావనం

## కవనాలె పెళ్ళిళ్ళు

ఆ రేళ్ళ క్రితం ఒక మిత్రురాలి కూతురు పెళ్ళికి వెళ్ళడం జరిగింది. పెళ్ళికొడుకు అమెరికాలో ఉంటున్నాడు. అంత అందంగా కాకపోయినా మనిషి కండబట్టి బలిష్ఠంగా ఉన్నాడు. పెళ్ళికూతురు అందంగానే ఉంటుంది. అంతేకాక బియస్సీ వరకు చదివింది. ఆ పెళ్ళికి ఆమె స్నేహితురాళ్ళుకూడా వచ్చారు. అందులో ఒక అమ్మాయి తల్లి తమ పిల్లకో సంబంధం చూడమంటే సరేనని బి. యస్సీ. చదివి బాంకులో ఉద్యోగం చేస్తున్న ఒకరిని చూపాం. అబ్బాయి "కట్నం ఏమీ అవసరం లేదు. పిల్ల బాగుంది చాలు" అన్నాడు. సంబంధం కుదిరినట్లే కదా అని అందరూ అనుకున్నారు. చివరికి అమ్మాయి మాత్రం అతణ్ణి పెళ్ళి చేసుకోనంది. ఎందుకని నేను తరిచి తరిచి అడిగితే "పిల్లవాడు తనతో సమానంగా చదివాడట. నల్లగా ఉన్నాడట. అప్‌టు డేట్ కాడట, హిప్పీ క్రాపు లేదట". ఇప్పుడు ఆమెకు ఇరవై ఎనిమిది సంవత్సరాలొచ్చినా పెళ్ళి కాలేదు.

జుట్టు పెంచుకుంటేనే 'మాడర్న్ కాటగిరీ'కి చెందిన మనిషి అనుకుంటే చాలా పొరపాటే. ఈ కాలంలో వూహల్లో తేలియాడించే నవలలు, కథలు చదివి, సినిమాలు చూసి ఏ సినిమా హీరో లాంటి వ్యక్తి దొరకాలి అంటే అవివేకం.

ప్రతి ఒకళ్ళకి అభిరుచులు ఉంటాయి. అవి మోతాదు మించితే ప్రమాదం.

తమ కున్న అభిరుచులు నూటికి నూరు పాళ్ళు ఫలించక పోవచ్చు. అంత మాత్రాన అభిరుచులను విడిచి పెట్టుకోవాలని కాదు, ఉన్న పరిస్థితుల్ని అనుగుణంగా మార్చుకోవడమో, మారడమో మంచిది. ఓర్పుతో మృదువుగా వ్యవహరిస్తే భాగస్వామిని తామనుకునే రీతిగా దారికి తెచ్చుకో వచ్చు. లేదా ఉభయులూ సమస్యలను సర్దుబాటు చేసికొని వ్యవహరిస్తే మంచిది. అంతు పొంతులేని గొంతెమ్మ కోర్కెలు కోరడం అసమంజసం. పెళ్ళి చేసుకున్నాక దంపతులు మనసులు కలిస్తేనే ఆ జీవితం సుఖప్రద మవుతుంది. దానికి ఇద్దరూ సర్దుబాటు మనస్తత్వం కలిగి ఉండాలి. ఎర్రగ బుర్రగా ఉండాలని అనుకోవడం—తీరా చేసుకున్నాక అతడు ఏ తాగుబోతో అని వ్యభిచారుల వెంబడి తిరుగుతాడని దుఃఖించే వాళ్ళని చాలా మందిని చూస్తున్నాం.

ఇరవై అయిదు ఏళ్ళు దాటి, ఏ ఉద్యోగంలోనో స్థిరపడిన అమ్మాయిలు చాలామంది ఒక పట్టాన పెళ్ళికి ఒప్పుకోరు. ఎందుకంటే వాళ్ళు ఆర్థిక స్వాతంత్ర్యంతోపాటు ఒంటరి జీవితాన్ని కొనసాగించ డానికి అలవాటు పడి ఉండటం వల్ల వాళ్ళ జీవితం మెకానికల్‌గా సాగిపోతుంటుంది. ఈ నాడు ఒక్క జంటనగరాల్లోనే ఇరవై ఎనిమిది ఏళ్ళు దాటి పెళ్ళి కాకుండా ఉన్నవాళ్ళు దాదాపు ముప్పయిరెండు వేల మేరకు ఉన్నారట. వాళ్ళలో ఏ కొద్ది మందికో వివాహం జరగవచ్చు. తక్కిన వాళ్ళకు పెళ్ళి జరుగుతుందని నమ్మకం లేదు.

పూర్వకాలంలో పదహారేళ్ళ ఆడపిల్లను ఏభై ఏళ్ళ ముసలివాడికి ఇచ్చేవాళ్ళు. ఆ అమ్మాయి ముప్ఫయ్యేళ్ళు వచ్చేసరికి భర్త వైకుంఠం చేరుకునేవాడు. దానితో ఆమెను ఇంట్లో కూర్చో పెట్టేవాళ్ళు. రాను రాను ఎనిమిది తొమ్మిది సంవత్సరాలు తేడాతో పెళ్ళిళ్ళు చేసుకుంటున్నారు. వధూవరుల వయోభేదం ఎంత ఉండాలన్న సమస్య కాదు కాని పిల్లల్ని కనేసరికి ముసలివాళ్ళుగా కనపడతారు ఆడవాళ్ళు. అందుకే చిన్న వయసు గల చిన్న దాన్ని చేసుకోవడం ఆచారంగా వస్తుంది. ఇప్పుడిప్పుడు సమాన వయస్సున్న వాళ్ళు వివాహాలు చేసుకుంటున్నారు.

మన సాంఘిక వ్యవస్థలో తమ కన్న పెద్ద వయసు స్త్రీని పెళ్ళి చేసుకునే ఆచారం లేదు. తామే ఎందుకు పెద్దవాళ్ళను చేసుకోవాలి. చిన్నవాళ్ళని ఎందుకు చేసుకోకూడదు అనే అభిప్రాయం స్త్రీల లోను, పెద్దవాళ్ళను చేసుకుంటే తప్పేమిటి అనే ధైర్యం మగ వాళ్ళలోను కలిగితే సమాజంలో అసంఖ్యాకంగా ఉన్న కన్యలకు పెళ్ళిళ్ళు జరుగుతాయి.

ఆర్థిక ప్రాతిపదిక మీద కులాంతో పట్టింపు లేకుండా వివాహం చేసుకుంటే మంచిది. దీని అర్థం కట్నాలు తీసికోవడం కాదు. వధూవరుల్లో ఎవరో ఒకళ్ళు ఉద్యోగం చేస్తుంటే చాలు. అమ్మాయి తన కంటే చిన్నవాడినైనా చేసుకుంటే తప్పేమి లేదు. నేటి మన సమాజంలో ఆర్థికంగా చాలా వెనుకబడి తల్లి దండ్రులు కట్నాలు ఇచ్చుకోలేక తమ బిడ్డలకు పెళ్ళిళ్ళు చేయలేకపోతున్నారు. ఎక్కువ చదువులు చదివి ఉద్యోగాలు చేస్తూ తమ కంటే అధిక్యతలో ఉన్నవాడు దొరికేంత వరకు ఆగుదాం అనుకునే కంటే వచ్చిన వాటిల్లోనే మంచిది ఏరుకుని చేసుకుని భర్తతో కలిసి ఉంటే జీవితం సుఖంగా సాగిపోతుంది. అంతేకాని వూహాలోకాల్లో తేలిపోతూ. మధుర జీవితాన్ని కొనసాగించడం లేదని నిట్టూర్పు విడుస్తూ వాపోవడం ఆరోగ్యకరం కాదు.

— సరిపల్లి వసుంధరాదేవి

చర్మాన్ని తెల్లబరిచే
ప్రత్యేక మైనది
చర్మ వైద్యులు మరియు సౌందర్య
సలహాదారులచే ఆమోదించబడింది




అందంగా, తెల్లగా, కోమలంగా ఉండాలని
మీరు కలలుకనే ముఖ వర్చస్సు
పొందండి. ఫ్లోరోజోన్ లోని తెల్లపరిచే
నిగూఢ రహస్యం పై పై మెరుపు
కలిగిస్తుంది. శుభ్రపరుస్తుంది. చర్మపోషకం
మరియు టానిక్, ఫ్లోరోజోన్, మొటిమలు,
ముడుతలు, మచ్చలను సాఫీచేసి
జారిపోయిన చర్మానికి నవ్యరూపం ఇస్తుంది.

ఫ్లోరోజోన్
కాన్సన్ట్రేటెడ్ క్రీమ్ & లోషన్
హైజీనిక్ రిసెర్చి ఇనిస్టిట్యూట్
పోస్ట్ బాక్స్ 1192, బొంబాయి 400 001
ప్రముఖ కెమిస్టులు & దుకాణాలలో లభిస్తుంది
national-893 Tel

# పామోలివ్ షాంపూ. ఎంతో మేలైనది. మరెంతో పొదుపైనది.








## సారవంతమైన, అధునాతనమైన పామోలివ్ ఫ్యామిలీ షాంపూ

మీ ఇంట్లోని ప్రతి వారూ పామోలివ్ ఫ్యామిలీ షాంపూని వాడవచ్చు. ఇది పిల్లల జుట్టుపై సున్నితంగా పనిచేస్తుంది. మీ జుట్టును మెత్తగా మెరిసేలా చేస్తుంది. పొడిపొడిగా ఉన్నట్లనిపించకుండా జుట్టును శుభ్రపరుస్తుంది. ఇంటాయనకి కూడా సరిగ్గా సరిపడేది ఇది.

పామోలివ్ ఫ్యామిలీ షాంపూ : మీ కుటుంబంలోని వారందరికి చక్కని, సారవంతమైన షాంపూయొక్క సుఖాన్ని ఇచ్చేందుకు.




## ప్రోటీన్ సమృద్ధిగాగల పామోలివ్ ఎగ్ షాంపూ

ఇప్పుడు మీరు, మీ కుటుంబంలోని వారి కేశ సంరక్షణ కోసం సారవంతమైన ఎగ్ ప్రోటీన్‌ను సమకూర్చవచ్చు... పామోలివ్ ఎగ్ షాంపూతో. కొత్త పామోలివ్ ఎగ్ షాంపూలో గల సారవంతమైన ఎగ్ ప్రోటీన్ జుట్టు యొక్క కుదుళ్ళను పోషించి జుట్టును ఆరోగ్యంగా, జీవం చిందించేలా, దువ్వుకునేందుకు వీలుగా రూపొందిస్తుంది.

పామోలివ్ ఎగ్ షాంపూ: మీ కుటుంబంలోని వారికి పొదుపైన రీతిలో కేశ సంరక్షణ కోసం ప్రోటీన్ సమృద్ధిగా గలది.

**పామోలివ్ షాంపూలు: మీ కుటుంబానికి సున్నితమైన కేశ సంరక్షణ కోసం**

PRS.G.6.TL

ధరిస్తే రక్షింప బడతారట -- అలాని పూజారి చెప్పాట్ట..

నవ్వాలో ఏడ్వాలో అర్థం కాలేదు మూర్తికి. ధైర్యం చెప్పవలసిన పెద్దలే ఇలా పసిపిల్లల్లో భయ బీజాలు నాటుతోంటే ఇక ఈ దేశం బాగు పడేదెప్పుడు అని తెగ బాధ పడిపోయి స్కైలాబ్ గురించి వివరం చెప్పబోయాడు.

కుర్రాడు నమ్మలేదు. పైగా మొగం చిన్నది చేసుకుంటూ "మీకేమీ తెలీదు" అనేశాడు.

స్మిత రహస్యంగా నవ్వింది! కుర్రాడి కన్న తెలివి మాకు లేదని.

ఇంతకూ రూపాయి ఇస్తారా, ఇవ్వరా? అన్నట్టు నిరీక్షిస్తున్నాడు అబ్బాయి.

పిల్లలకు విడమరిచి చెప్పడం ఎంతకష్టమో అర్థం అయింది మూర్తికి.

రూపాయి తీసి ఇచ్చాడు.

ఆ కుర్రాడి ఆనందం చూసి తీరవలసిందే. ఆంజనేయుడిలా ఒక్క గంతులో క్యూలో చేరాడు.

"నేను కొనమంటే కొనలేదు" నిష్ఠూరంగా అంది స్మిత.

"నీది మూర్ఖత్వం. వాడిది అమాయకత్వం రక్షరేకు లేదన్న బెంగతో వాడు జ్వరం తెచ్చుకో వచ్చు."

"నాకూ జ్వరం రావచ్చు."

"నీ జ్వరం ఎలా పోగొట్టాలో నాకు తెలుసు... ఇంటికి పద" అన్నాడు కొంటెగా.

"ఛ" అంది మురిపెంగా స్మిత.

11—7—'79 ది డూమ్స్ డే!

సూర్యుడు భయం భయంగా ఉదయించాడు. కాకులు కావు కావుమని మొరపెట్టుకుంటున్నాయి.

ఆ రోజు అన్నీ అస్తవ్యస్తంగానే కనిపించాయి స్మితకు.

పాలు విరిగిపోయాయి.

కాఫీ లేదు.

స్నానం సగంలోనే కుళాయి ఆగిపోయింది!

స్టౌ వెలిగించడానికి అగ్గిపుల్ల గీస్తే విరిగి పోయింది!

అన్నీ అపశకునాలే!

మూర్తిని ఆఫీసుకి వెళ్ళవద్దని బ్రతిమాలింది.

"రాత్రి కదా శుభముహూర్తం. ఇప్పట్నించే సెలవు ఎందుకు?"

అయినా సరే వెళ్ళడానికి వీల్లేదని గీత గీసింది. సీత గీత దాటింది గాని మూర్తి దాటలేకపోయాడు.

ఇద్దరూ రేడియోకి అతుక్కుపోయారు.

12 దాటాక పాట ఆపి స్కైలాబ్ గురించి చెబుతూ ఇతర వివరాలకు వాయిస్ ఆఫ్ అమెరికాని వినమన్నారు శ్రీ రేడియోవారు.

"... వాయిస్ ఆఫ్ అమెరికా ప్రసారాలు ఉదయం 5—30, 6—30 ..." అంటూ ఇంకా చెబుతూ ఉండగానే—

"ఉదయం అయిదున్నరకి వినమని మధ్యాహ్నం 12 గంటలకు చెబుతున్నా రేమిటండీ ..."

"ఉద్యోగులకు ఎస్. బి. యు. కె. అని ఒక నియమం ఉంది. అంటే స్వంత బుర్ర ఉపయోగించ



పంటకూ... చిత్రం— టి. వి. యస్. మూర్తి

కూడదు—అని."

అంతవరకూ విశాఖ నిబ్బరంగానే ఉంది గాని రాత్రి 9 గంటలకు స్మితలో ధైర్యం అడుగంటి పోయింది.

కబుర్లూ, కథలూ, కారకకాయలూ: చివరికి "ఆంధ్రతేజం" కూడా ఆమెకు కావలసినంత ధైర్యాన్ని సరఫరా చేయలేకపోయింది.

మూర్తి తన స్వంత పద్ధతిలో ప్రయత్నించాడు గాని పట్టుచీర నలిగి పోతుందని దూరంగా జరిగిందా ఇల్లాలు.

"స్కైలాబ్ విరిగి మీద పడ్డా మీకు చీరల మీది వ్యామోహం పోదు" నవ్వాడు మూర్తి.

వాయిస్ ఆఫ్ అమెరికా చెబుతున్నది "స్కైలాబ్ ఇప్పుడే ఉత్తర అమెరికాను దాటింది... దానికి ఒక కుదుపు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారు శాస్త్రజ్ఞులు.. ఆ కదుపు, వాతావరణం: దాని వేగమూ మీద అది పడే స్థలం ఆధారపడి ఉంది...

హిందూ మహా సముద్రంలో పడవచ్చు ... వేగం అనుకున్న దానికన్నా ఎక్కువగా ఉంది. అది ఎక్కడ పడుతుందో నిశ్చితంగా చెప్పడం కష్టమే. ఇప్పుడే ఆఫ్రికాను దాటింది ... సారీ! మాకు సంకేతాలు అందడం లేదు. స్కైలాబ్ ఎటు పోతున్నదో తెలియడం లేదు."

రేడియోలో గురగురలూ: బరబరలూ ఎక్కువైనాయి.

స్మిత ఒంటినిండా సూదులు గుచ్చుకుంటున్నట్టుంది.

గుండెనిండా చలి ... వణుకు ...

మెదడుని చలి చీమలే కుట్టేస్తున్నాయి.

అంతా నిశ్శబ్దం ...

దుర్భరంగా ...

ఆఫ్రికా నుండి మన వూరు ఎంత దూరం?

ఎంత దూరం? ... ఎంత ...

ఢమేల్ ... టప్ ... టప్ ... టప్ ...

కెవ్వున అరిచి మూర్తికి అతుక్కుపోయింది స్మిత.

* * * *

"అమ్మా! కళ్ళు తెరు! మనం బ్రతికే వున్నాం ఇందాక పిల్లి అటకమీదనుంచి స్టీలు కారేజీ కింద పడగొట్టి ఢమేల్ ... టప్ ... టప్ చేసింది" అంటూ కుదిపాడు భార్యని.

ఉలిక్కిపడి నీరసంగా కళ్ళు తెరిచింది స్మిత.

"నరకం నుండి స్వర్గానికి వచ్చామా?" మరింత నీరసంగా అడిగింది.

"నరకం ఏమిటి? స్వర్గం ఏమిటి? ... నీ మొగం!" బుగ్గలు పుణుకుని వూపివేశాడు బలంగా.

ఇంతలేసి కళ్ళతో చుట్టూ చూసింది స్మిత.

మొదట తాను నరకానికి వెళ్ళినట్లు జ్ఞాపకం. అక్కడ యముడు మరెవరో కాదు. మన ఎన్.టి.ఆర్.

"స్వామీ! భూలోకంలో మా మెస్ కాకుండానే దురాత్ముడు స్కైలాబుడు మమ్మల్నిక్కడికి పంపివేశారు సార్! మేమిద్దరమూ భూలోకంలో మీ అభిమానులే. దయచేసి మమ్మల్ని స్వర్గానికి పంపేయండి సార్!" అంది స్మిత.

తనకే స్వంతం అయిన బాణీలో "హహ్హా ... హహ్హా ..." అని అన్నాడు ఎన్. టి. ఆర్. "మీరు మా అభిమానులే అయినా ... హహ్హా. ఇక్కడే పడి ఉండుడు" అన్నాడు

యముని ఆజ్ఞ కాగానే స్కైలాబుడి కంటే భయంకరుడైన యమభటుడు తాను కట్టుకున్నది కంచి పట్టుచీరే అని అయినా సంకోచించక తనను నలిపి ... నలిపి ...

"అమ్మా! ఏమిటలా మాట్లాడుతున్నావ్! ఎస్. ఎల్. డీ! ఎస్. ఎల్. డీ!" అని అరుస్తూ ఆమెను మళ్ళీ కుదిపివేశాడు మూర్తి.

అప్పటికి పూర్తిగా ఈ లోకానికి తిరిగి వచ్చింది స్మిత. తను నలిగి పోతున్నది యమభటుడి చేతిలో కాదనీ, భర్త కౌగిలిలోనేనని గ్రహించి దూరంగా జరిగింది,

"ఎస్. ఎల్. డీ. ఏమిటండీ?" అడిగింది స్మిత నలిగిన పట్టుచీరకేసి జాలిగా చూసుకుంటూ.

స్కైలాబుడి పేరు చెప్పి అరగంట అమర సుఖం అనుభవించిన మూర్తి. "స్కైలాబుడు లబోదిబో! ఆస్ట్రేలియా వద్ద పడ్డాడట" అంటూ భార్యను ఉషారుగా వూపివేశాడు.

పట్టుచీర మళ్ళా నలిగిపోయింది ఈసారి హాయిగా!


* * *

"ఇప్పుడు తలచుకుంటే నవ్వు వస్తుంది గాని ఆ నాడు ఎంత భయపడిపోయావో" అని స్మిత గత స్మృతుల నుండి బయటపడి.

"ఆంధ్ర తేజం!" ఎకసెక్కంగా అన్నాడు మూర్తి.

"ఒక ఆంధ్రులే అన్న మాట ఏమిటి. ప్రపంచంలో అందరూ భయపడిపోయారు." అని చిరుకోపం తెచ్చుకుంటూ ఆమె నోరు ఎత్తి వేగోడి అయింది.

మూర్తి ఆ వేగోడివి ...? *




**పూప్-సీ®** పొందండి

పూప్-సీ ఫీడర్ పిల్లలకు అతి ఆవశ్యకమైనటువంటి స్వాభావికమైన ఆనందాన్ని ఇస్తుంది.


**మీరు పిల్లలకు పాలివ్వ వలెనని ఎంత. ఆరాట పడ్డప్పటికి కొన్ని సమయాల్లో ప్రకృతి మీకు సహకరింపక పోవచ్చును.**

దిగులు చెందకండి. పూప్-సీ ఫీడర్‌ని నమ్మండి. అది మీరు పిల్లకి ఇచ్చే ప్రేమని రక్షణని ఇస్తుంది. పిల్లలు హాయిగా మృదువుగా చప్పరించుతూ సుఖముగా పాలు త్రాగుటకు కావలసిన విధంగా

మృదువైన నిప్పల్, తగు మోతాదులో పాలువచ్చేటట్లు సీసా ప్రత్యేకంగా తయారుచేయబడినది. పిల్లలు వారి పాలకోసం బాధ పడ నవసరం లేదు. పాలు ఇచ్చేటప్పుడు ఏ విధమైన కష్టము ఉండదు—పాలు పట్టిన తరువాత వారు ఏ మాత్రము ఆలసిపోరు.

మీ పిల్లలకు పాలు పూప్-సీ ఫీడర్‌తో ఇవ్వండి వారు నిజంగా తృప్తిగా ఉంటారు. కారణం వారికి సరియైన పోషకపదార్థం లభిస్తుందిగనుక. పిల్లలు పెరుగుతున్న కొలది, పూప్-సీ ఫీడర్‌ని నమ్మినందు వలన మీరు సంతోషిస్తారు.



**పూప్-సీ®**

భారత దేశంలో అత్యధికంగా అమ్మబడుతున్న బేబిఫీడర్స్ మరియు నిప్పల్స్

INNOVATION/BLD/TEL/18


పెద్ద విష్ణుచక్రం గాని ఉందేమిటి స్కైలాబ్‌ని అడ్డుకోడానికి? మీకు ఏ. యూ, ఏ. టీ.— అంటే ఆవేశం ఎక్కువ. ఆలోచన తక్కువ...!"

బుంగ మూతి పెట్టింది స్మిత.

"ఊరేగింపుల వల్లా, నినాదాల వల్లా స్కైలాబ్ పడక మానుతుందా? అయినా అసలు మన దేశంలో పడక పోవచ్చునని అమెరికా అంటున్నది..."

ఇక వాదన వల్ల లాభం లేదని మూర్తిని ఆలయానికి లాక్కుపోయింది స్మిత. ఎప్పుడూ లేనిది కొబ్బరికాయ కొట్టింది. అర్చన చేయించింది. తరవాత గన్నేరు చెట్టు కింద కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నారు. ఆలయం జనంతో కలకలలాడుతున్నది. ఎన్నడూ రాని వారు కూడా గుంపులు గుంపులుగా వస్తున్నారు. స్కైలాబ్ శాంతి కోసం స్పెషల్ పూజలు జోరుగా సాగుతున్నాయి. అందరికీ కుంకుమ, ప్రసాదం ఇస్తూ "మీ కిక భయం లేదు." అని భరోసా యిస్తున్నాడు పూజారి.

ఆ పక్కనే రక్షరేకులు అమ్ముతున్నారు. మామూలు రోజులలో పది పైసలు. కాని ఇప్పుడు రూపాయి కొకటి! దానికి హనుమంతుని తోకలా పెద్ద క్యూ.

"మనమూ కొందామండీ!"

"ఎం. ఎస్. కే.!... అంటే మూర్ఖత్వాన్ని సమర్థించకూడదు!" నవ్వేశాడు మూర్తి. స్మిత నోరు చేగోడీ అయింది!

"భయపడకు బేలా!... ఎన్. ఎం. ఎస్. ఆర్!"

"అబ్బబ్బ! చంపుతున్నారు బాబూ! అర్థం అఘోరించండి!"

"ఎన్. ఎం. ఎస్. ఆర్ — అంటే — నీ మొగుడే నీకు రక్షరేకు!"

"అయ్యా రేకు గారూ! సంతోషించాం" దండం పెట్టింది.

"అయితే ఎస్. ఎస్. బీ — సంతోషమే సగం బలం!" ఆశీర్వదించాడు. అతని పోజు చూసి నవ్వేసింది స్మిత.

పది నిముషాల నుండీ — కొంతదూరంలో మోకాళ్ళ మధ్య ముఖం దాచుకొని విచారంగా కూర్చున్న అబ్బాయిని గమనిస్తూనే ఉన్నాడు మూర్తి. పిలిచాడు.

"అలా ఉన్నావేం?" అడిగాడు.

"రక్షరేకు కొందామంటే నాన్నగారు రూపాయి ఇవ్వలేదు" అన్నాడు దిగులుగా.

"రక్షరేకు ఎందుకు?"

ఈయన రూపాయి ఇవ్వవచ్చన్న ఆశ చిగురించింది ఆ పసి హృదయంలో... ఉత్సాహంగా చెప్పడం మొదలుపెట్టాడు.

రాహు కేతులు — సూర్యచంద్రల్ని మింగుతున్నారు కదా! సూర్యచంద్రులకు కోపం వచ్చి— ఈ మింగుడు మాకేనా? భూమికి లేదేం?— అని బ్రహ్మని అడిగారట. సరేనని భూమిని మింగడానికి స్కైలాబుడు అనే రాక్షసుని పంపుతున్నాడట బ్రహ్మ. ప్రళయం వస్తుందట. నాశనం అయి పోతారట అందరూ. రక్షరేకు

కళ్ళు తెరిచింది స్మిత. కలువ రేకుల మీద మంచు బిందువుల్లా కన్నీళ్ళు!

"చ! ఏమిటిది?" గోముగా అడిగాడు కొనగోట కన్నీళ్ళు తుడుస్తూ.

ఆరునెలల క్రితం పెళ్ళయి, మూడు నెలల క్రితం కాపురానికి వచ్చిన స్మిత, బి. ఏ. — పెళ్ళి కాక ముందే నాలుగు బళ్ళ నవలలు చదివేసింది. సినిమాలు చూడ్డంలో ఒకే సంవత్సరంలో డబుల్ సెంచరీ కొట్టి రికార్డు స్థాపించింది. నవలలూ, సినిమాల్లోని ప్రేమఘట్టాలూ, "పట్టులూ" ఆమె హృదిలో వరుస నంబరు ప్రకారం 150 పైగా ముద్రితమై ఉన్నాయి. అవన్నీ ఆ వరుస క్రమంలోనే తమ నూతన జీవితంలో సరిగా అలాగే అనుభవించేసి మరో రికార్డు స్థాపించాలని ఆమె తపన కాని పక్కారు పాతిక దాటకుండానే ఈ అవాంతరం...

ఆమె హృదయం బరువెక్కింది. దుఃఖాన్ని ఆపుకోలేక పోతున్నది. మొగం నిండా నీరు మేఘాలు, కన్నీటికి కళ్ళు ఆనకట్టలే అయినాయి. మూతి చిట్లి చేగోడీలా బిగుసుకుపోయింది. చూడగా చూడగా ఆ చేగోడీని కొరుక్కు తినాలనిపిస్తోంది మూర్తికి. సమయం

# ఎస్.ఎల్.డీ.

## ప్రఫుల్ల చంద్ర

అనుకూలంగానే ఉంది గాని సందర్భం — సంతకం లేని వినతిపత్రం — అయింది!

ముంగురులు సవరిస్తూ "ఏమయింది రమ్యా?!" ప్రేమ కురిసిపోతూ అడిగాడు.

"మన వూళ్ళో స్కైలాబ్ పడుతుందట. చాలామంది వూరు విడిచి వెళ్ళిపోయారట. మా అమ్మ మనల్ని వచ్చేయమని రాసింది. సెలవు పెట్టేయండి. పోదాం" గబగబ చెప్పేసి, బరువు దిగిపోయినట్టు నిట్టూర్చింది, ఆ ధీరవనిత.

ఇంకో సందర్భంలో అయితే మూర్తి ఆమెని వేళాకోళం పట్టించేవాడు. కాని పరిస్థితి గ్రహించి నిగ్రహించుకున్నాడు. నిజమే. వూళ్ళో ఎక్కడ చూచినా, విన్నా ఇదే గొడవ.

స్కైలాబ్... స్కైలాబ్...

అసలే ప్రజలు భయభ్రాంతులవుతుంటే దిన పత్రికలు మరింతగా పిరికి మంటు నూరి పోస్తున్నవి. కవిత్వ ధోరణిలో శీర్షికలు వ్రాసే ఒక దినపత్రిక స్కైలాబ్‌ని భూతంగానూ, భస్మాసురుని గానూ పోల్చితే అమాయకులైన ప్రజలు నిజంగా భూతమే అనుకొని భయపడిపోసాగారు. తెలిసినట్టు నటించే వాడికి తెలియని వాడి చూసే మరింత లోకువ. చిలవలూ పలవలూ, స్వంత కవిత్వమూ — స్కైలాబ్‌ని బ్రహ్మరాక్షసిని చేశాయి. విద్యాధికులు కూడా మరింత మూర్ఖంగా గడగడ లాడి పోతున్నారు.

ఇదంతా చూస్తూంటే నవ్వు వచ్చేది మూర్తికి. నవ్వితే ఆమెకు భయం తగ్గక పోగా, కోపం వస్తుంది. అందుకే సౌమ్యంగా అనేక శాస్త్ర విషయాలు చెప్పాడు. జన నష్టం ఉండదని అమెరికా చేసిన ప్రకటన గురించి చెప్పాడు.

కాని ఆమెకు నమ్మకం చిక్కలేదు. ప్రభుత్వ ప్రకటనలకూ, జరిగే దానికీ సంబంధం ఉండదని ఆమె దృఢ విశ్వాసం. పైగా స్కైలాబ్ గురించి మూర్తి కేమీ తెలియదని ఆమె నమ్మకం.

"స్కైలాబ్ 500 ముక్కలై పడిన తరవాత రోడ్డు రోలర్ల మాదిరిగా దొర్లుకుంటూ వచ్చి 16 వేల చ. మైళ్ళ స్థలాన్ని చదును చేసేస్తాయట. నీలి మంటలు లేస్తాయట. నీలినీడలు కనిపిస్తాయట. భస్మం తప్ప ఏమీ మిగలదట. అమెరికాకి మనం అంటే కోపం అందుకే మనకు దగ్గరగా అది పడేటట్టు చేస్తున్నారు..." ఈ వివరాలన్నీ చెప్పి, "కన్యాకుమారికీ మన వూరు ఎంత దూరమండీ" అడిగింది భయంగా.

"మన పక్క సందులోనే ఉంది — కన్యాకుమారి!" నవ్వేశాడు.

స్మిత, రమ్యంగా నవ్వలేదు. బిగుసుకుపోయింది. ఆమె అమాయకత్వం చూచి జాలి వేసింది మూర్తికి. "అయిదో క్లాసు అయిదేళ్ళు చదివిన అండాళమ్మ గారు ఏదో చెబితే బి. ఏ. పాసైన నీవు నమ్మేయడం ఏమీ బాగా లేదు పిల్లా! బొత్తిగా "బి. ఎ. బి.ఎల్." వి కాకు" మృదువుగా మందలించాడు.

"బి. ఏ. బి. ఎల్.— అంటే?"

"బొత్తిగా ఏ మాత్రమూ బుద్ధిలేదు అని అర్థం!" నవ్వాడు. అతని నవ్వులో శృతి కలిపింది గాని, అతడు ఎంతగా ప్రయత్నించినా, ఆమెకు ధైర్యం చిక్కలేదు. అబద్ధాని కున్న పాపులారిటీ నిజానికి లేదు. భయం వాయువేగంతో ప్రపంచాన్ని చుట్టి వేస్తే, ధైర్యం కుంటుతూ ముక్కుతూ, మూల్గుతూ బయలుదేరుతుంది కదా!

"మరి పత్రిక లెందుకలా ఘోషిస్తున్నాయి?" అడిగింది.

"పత్రికా విలేఖరులూ నీలాంటి మనుషులే. నీవు అండాళమ్మ మాటలు నమ్మినట్లే: వాళ్ళూ అప్పలమ్మ భయాలనూ: కప్పలయ్య ఆందోళనలనూ మూటకట్టి పేపర్లు నింపి వేస్తున్నారు. కాని బాధ్యతాయుతంగా ఆలోచించి: అవగాహన చేసుకుని వ్రాయడం లేదు.... అద్దం కిందపడి బద్దలైతే ముక్కలు ఎలా వెదజల్లబడతాయో ఇప్పుడూ అంతే. కొన్నివేల చ. మైళ్ళ సువిశాల ప్రాంతంలో ఈ ముక్కలు అక్కడక్కడ పడతాయి గాని ఈ "స్కైలాబుడు" భూమిని చాపలా చుట్టేసి చంకన పెట్టుకు పోతాడని కాదు..: అయినా ఎవరో యోగ విద్యతో దాన్ని తప్పిస్తానని ప్రకటించారు కదా! మన ప్రభుత్వం కూడా స్పెషల్ అర్చనలు చేయిస్తున్నది. ఇంకా ఎందుకు భయం?"

"మంత్రాలకు చింతకాయలు రాలుతాయటండీ?!"

"నీ వొక గో. పి. వి — అంటే గోడమీద పిల్లివి!! అటు శాస్త్రాన్ని నమ్మవు. ఇటు దైవాన్నీ నమ్మవు. అటూ ఇటూ దూకుతావు... భయపడకు బేలా! నేనున్నా. స్కైలాబ్ పడేటప్పుడు నే నిలా నన్ను బంధించి..."

"అబ్బ! వదలండీ!" లేచి కూచుంది.

"నెత్తిన స్కైలాబ్ పడినా, వదలను, పిరికియమో, వీరస్వర్గమో -- ఇద్దరికీ కలిసే!" అన్నాడు [illegible]. నెన్నెలను ఇక ఏ మాత్రమూ నేస్తు చేయకూడదన్నట్టు ఆమెను హత్తుకుంటూ.

అప్పటికి ఆమె శరీరంలో కాస్త ధైర్యం సరఫరా అయింది. కాస జరిగి, "ఏమండీ! కంచిలో మీరు నా కోసం కొన్న పట్టుచీర... ఎందుకైనా మంచిది... మా చెల్లికి పంపివేస్తాను" అంది ప్రేమాయణంలో చీరల వేలంలా.

"వద్దు. ఎల్లుండి నువ్వే కట్టుకో... నేను మన పెళ్ళి నూలు వేసుకుంటా. తీరా మనం స్వర్గంలో అడుగుపెట్టాక ఇంద్రుడికీ తెలియవద్దూ—మనం కొత్త జంట అని!"

స్మితకు కోపమే వచ్చింది...

10—7—79

మూర్తి ఇంటికి రాగానే చదువుతున్న "ఆంధ్ర తేజం" పక్కనే పడవేసింది స్మిత.

ఆ పుస్తకంలో..." "ఆంధ్రుల సాహసాలు మూరెడు. రోసాలు బారెడు. ధైర్యసాహసాలు... పున్నులు... టన్నులు ... కందకు దురద ఎంత సహజమో ఆంధ్రులకు వీరత్వం అంత సహజం ఇతరులకు దక్కకుండా వీరత్వాన్ని హోల్‌సేల్‌గా రంగరించి ఆంధ్రమాత తన అనుంగు బిడ్డలకు ఉగ్గుపాలతో పట్టేసింది. ఇంకేముంది? ఒక్కొక్క ఆంధ్రుడూ ఒక్కో కొదమ సింగం!" అని వర్ణిస్తూ ఆంధ్ర హీరోల (సినిమా హీరోలు కాదు) కథలున్నాయి.

ధైర్యం తెచ్చుకోడానికి ఇలాంటి కథలు చదవడం మంచిదే. మరి అలాంటి వీరులున్న గడ్డ ఇప్పుడు స్కైలాబ్ అనేసరికి ఎందుకు గజగజలాడి పోతున్నదో అర్థం కాలేదు మూర్తికి. ఇది ఇప్పటి ఆంధ్రుల తేజం కాబోలు!

"అండాళమ్మ కలెక్టర్ కార్యాలయం వరకు మహిళల వూరేగింపు జరపాలంటున్న దండీ!"

"ఎందుకు?"

"స్కైలాబ్‌ని మీ నెత్తి మీదే వేసుకోండి! తృతీయ ప్రపంచాన్ని నాశనం చేయడమే అమెరికా లక్ష్యం! — లాంటి నినాదాలు చేస్తూ మద్రాసు లో మహిళలు అమెరికా రాయబారి కార్యాలయానికి వూరేగింపు నిర్వహించారట. మన వూరిలో రాయబారి లేడు. కనుక కలెక్టర్ కార్యాలయానికి వూరేగింపు జరపాలని అండాళమ్మ ఆలోచన."

ఫక్కున నవ్వేశాడు మూర్తి. "కలెక్టర్ గారి

"రమ్మా!"

అరుస్తూ లోనికి దూసుకు వచ్చాడు రమణ మూర్తి. ఆ గావు కేకకు హడలిపోయి చూసింది రమ్యస్మిత, బి. ఏ.

అతని ఒక చేతిలో కిలో మల్లెలు. మరో చేతిలో కిలో జిలేబీ! గాలిలో తేలిపోతున్నట్టు ఉన్నాడు మూర్తి.

"ఏమిటి స్వామీ? ఏమిటి ఈ ఉత్పాతం?!" కళ్ళు పెద్దవి చేసి చూసింది. కళ్ళనిండా ఎంత ఆశ్చర్యమో అంత వెలుగు! ఆమె అలా చూస్తే పులకించి పోతాడు మూర్తి.

దగ్గరగా జరిగి "చెప్పుకో చూద్దాం!" వూరిస్తూ అడిగాడు. కాసేపు ఆలోచించింది. "ఈరోజు మన పెళ్ళి రోజు కాదు... మీ పుట్టిన రోజూ, నా పుట్టిన రోజూ కాదు... మీకు ప్రమోషన్ ఇంతలో రాదు. బదిలీ కాదు. మరేమిటమ్మా?" గోముగా అడిగింది.

"ఇవాళ తేదీ?"

"పదకొండు."

"నెల?"

"జూలై."

"ఇంకా జ్ఞాపకం రాలేదా? సంవత్సరం క్రితం... సరిగా ఇదే రోజు... ఇద్దే క్షణం...!"

"ఉహూ..."

"ధడేల్...టప్... టన్... ఎనా... ఒక పిరికి అమ్మాయి హడలిపోయి వాకు హత్తుకుపోయి.. ఇలా నలిగిపోయింది..." అంటూ ఆమెను విశ్వ విఖ్యాత నటసార్వభౌమలా ఒడిసి పట్టుకున్నాడు మూర్తి.

ఆమె వారించలేదు... నలిగిపోతూ కిలో మల్లెలు ఒకేసారి వికసించినట్టు నవ్వింది. అతని హృదయం కిలో జిలేబీల తీయదనంతో నిండి పోయింది.

ఆరోజూ, ఆ క్షణమూ, అంతకుముందు రెండురోజులూ — సినిమాలా ఆమె కళ్ళ ముందు నిలిచాయి.

* * *

9—7—79—పౌర్ణమి!

ప్రపుల్ల చంద్రుడు పిచ్చ పట్టినట్టు పేట్రేగి పోతున్నాడు. డాబా మీద యువ జంట...రమణ మూర్తి పిట్ట గోడ నానుకొని కూర్చున్నాడు. అతని ఒడిలో తలపెట్టుకుని చాప మీద నడుము వాల్చింది స్మిత.

భార్య మొగాన్నీ, చంద్రుణ్ణీ మార్చి మార్చి చూస్తున్న మూర్తి, రెండూ ఒకేలా ఉన్నాయి స్మీ — అనే నిర్ణయానికి రాబోతున్న సమయంలో... సరిగా అదే సమయంలో...

"ఏమండీ!... నేను చచ్చిపోతే..." దుఃఖ భారం వల్ల మరి మాట్లాడలేక పోయింది స్మిత.


ఉలిక్కి పడ్డాడు మూర్తి. భార్య కలగంటూ, కలవరిస్తున్నదా?

"రమ్మా!" తియ్యగా పిలుస్తూ ముక్కు గుంజాడు.



ప్రతిభతో శ్రోతలను అలరించాలిట! ప్రతిఫలంగా తనకేమీ ఇవ్వలేకపోయినా తన కళకు గౌరవ సూచకంగా ఏదో బహుమానం ఇస్తారట! తనకు లేని ఆదరం తన కళకు ఎందుకు? ఈ సమాజంలో కళాకారుడికి లేని స్థానం కళకు ఉందా? ఈ సమాజానికి కళలు కావాలి. కాని కళాకారులు అవసరం లేదు. గానం కావాలి. గాయకుడు కాదు కావలసింది. ఎలా పాడుతున్నాడో అని ఆలోచిస్తారే కాని ఎలా బ్రతుకుతున్నారో పట్టించుకోరు. తనకైతే "నేను పాడినందుకు గౌరవ సూచనంగా గుర్తు ఏమీ నాకు అక్కరలేదు. నా భార్యా బిడ్డలకు కాస్త తిండి పెట్టుకునే అవకాశం కల్పించండి" అని ఎలుగెత్తి చెప్పాలనిపించింది. కాని కనీసం అతను ఎదుర్కొంటున్న ఆర్థిక అశాంతిని కూడా వాళ్ళతో వ్యక్తపరచలేకపోయాడు. వాళ్ళు తన కళా కౌశల్యాన్ని కొనియాడి మీ గాన మాధుర్యంతో మా సభ నలంకరించి శ్రోతలను అలరించమని మాత్రమే అంటే తన స్థితి ఎలా చెప్పగలడు? నేటి ఈ సమాజంలో కళకు ఉన్న స్థానం కళాకారులకు లేదు. కళతోపాటు కళాకారుడుకూడా గౌరవాన్ని పొందగలగాలి. ఆనాడే అతని 'జీవిత సాఫల్యం' సిద్ధిస్తుంది. ఆ శుభ సమయం కళాకారుల జీవితంలో ఆగమిస్తుందా?


బరువెక్కిన హృదయంతో ఆలోచిస్తూనే ఉండిపోయాడు మనోహర్. *



ఫైనలు చదివి ఏ గుమాస్తాగానో ఎలా స్థిరపడినా ఇలా ఉండేదికాదు తన జీవితం. అసలు తనకు, తన కళకు ఈ సమాజంలో ఉన్న విలువ ఏమిటి ? తనలో ఉదయించిన ఆ ప్రశ్నకు మాత్రం బదులు దొరకలేదు. మధుమాల ఎంత సముదాయించినా ఏడుపు మానలేదు పాపాయి. లాలనగా పాపాయిని అందుకున్నాడు. భుజంమీద వేసుకొని జోకొడుతూ పాట అందుకున్నాడు. ఒకప్పుడు శ్రోతలందరి మన్ననలూ అందుకున్న మధురగీతం. గానం చేస్తున్నప్పుడు తన పాటకు అందరూ పరవశించిపోతున్నప్పుడు అప్పుడే అనుకున్నాడు. 'ఇంతకంటే జీవితసాఫల్యం ఏం ఉంటుంది'? అని, అందుకే పాపాయిని సముదాయించడానికి ఆ పాటే పాడుతున్నాడు. ఆకలికి తల్లడిల్లుతున్న పసిపాపకు పాలు. రుచిస్తాయి గాని ఎంత మాధుర్యంగా పాడితే మాత్రం పాటలోని మధురిమ తాగదుగా! అందుకే తన బహిర్ ప్రాణమైన బంగారుపాపకు అతని పాట నిద్రపుచ్చలేక పోతోంది. అశేష ప్రజానీకాన్ని అలరించిన గానం తన చిట్టితల్లిని ఊరడించలేకపోతుంది. నిట్టూర్చాడు మనోహర్. పాపాయిని మధు చేతుల్లో పెట్టి వీధిలోకి బయల్దేరాడు. తను వెళ్ళబోతుంటే మధుమాల చెప్పింది. బియ్యం నిండుకున్నాయి అని. పెండబ్బాతోపాటు తీసుకురమ్మని, తెల్సిన వాళ్ళందరి దగ్గరకు వెళ్ళి కాస్త డబ్బు అప్పుగా ఇమ్మని, తెలిసీ, తెలియని దుకాణాదారులందరినీ అరువుగా సరుకులు ఇమ్మని, అడిగి లేదనిపించుకొని, కాదనిపించుకొని. భారంగా అడుగులు వేసుకుంటూ ఇంటి ముఖం పట్టాడు. ఏమిటో తనూ, తన జీవితం అంతే అప్పుకోసం ఆశతో కాకపోతే, ఏమైనా పాఠాలు కుదురుతాయేమో అన్న అవస్థతో వీధులవెంబడి పిచ్చికుక్కలా తిరగడం పూర్తి అయింది.

ఇంట్లోకి అడుగు పెడుతూనే 'కాసిని మంచి నీళ్ళు ఇవ్వు మధూ!'' కాలే మనస్సుతోపాటు కాలి పోతున్న కడుపు మంట చల్లార్చుకోవాలని అడిగాడు.

''కాళ్ళూ చేతులూ కడుక్కోండి. వడ్డిం చేస్తాను'' మధుమాల మాట అతనికి కాస్త ఆశ్చర్యాన్ని కలిగించింది. మౌనంగా కంచంముందు కూర్చున్నాడు. అన్నం, పులుసూ వడ్డించింది. 'బియ్యం ఎలా సంపాదించావు?'' అని అడగ టానికి అభిమానం అడ్డువచ్చింది. ''ఆకలి రుచి ఎరుగదు'' అంటారేగాని మనోహర్ ఆకలి ఎంతగా దహించేస్తున్నా ఆ పూట భోజనం రుచిగా అని పించలేదు. తన ఆత్మ గౌరవానికి భంగం కలిగి నట్టుగా అనిపించసాగింది తను అప్రయోజకుడు, అసమర్థుడు బ్రతకటం చేతకానివాడు. ఏ తనదీ ఒక బ్రతుకేనా? కట్టుకున్న భార్యకూ, కన్నబిడ్డకు తిండిపెట్టలేకపోతున్నాడు. రోజు రోజుకూ ఆర్థిక ఇబ్బందులు అతనికి మనశ్శాంతి లేకుండాపోతుంది. అతనికి ప్రాణప్రదమైన, ఆరాధ్యనీయమైన తంబురాను చేతుల్లోకి తీసుకుని శ్రుతి కలిపి పాడుకోలేక పోతున్నాడు. ఒకప్పుడు రోజుకు ఎంతోసేపు సంగీత సాధన చేసే కాని జీవితానికి సాఫల్యం లేదేమో అనిపించేది. తను ఆరాధించిన గానకళ అంటేనే విసుగ్గా అని



పిస్తుంది ఇప్పుడు. బ్రతుకు తెరువు ఏర్పరచలేని ఈ కళను తనెందుకు చేపట్టాడో?

తన ప్రాణ స్నేహితుడు సుధాకర్ ఒకనాడు అన్నాడు. ''ఇంత బాగా పాడతావు నేను సినిమా డైరెక్టర్నికదా! నాతో రావోయ్. హాయిగా సినిమాల్లో పాడొచ్చు. కావలసినంత రాబడి'' అంటే తనే ఏమన్నాడు. తను ఇంతగా ఆరాధిస్తున్న తన కళను అవమానించలేను అన్నాడు. డబ్బుకోసం తాను కళా సరస్వతిని దిగజార్చలేను అన్నాడు. ఇంకెప్పుడు ఇలాంటి సలహాలు చెప్పవద్దన్నాడు.

సుధాకర్ నవ్వేసి ''మళ్ళీ జన్మలో బాగుపడవు. ఈ సమాజంలో బ్రతకటం సామాన్యంకాదు. నీ వాళ్ళను సుఖపెట్టలేవు'' అన్నాడు.

అతను చివరగా అన్నమాట ఆ రోజు తనకు మరీ పరితాపాన్ని కలిగించింది. ఈ సంగీతాన్ని నమ్ముకున్న ఎంతోమంది బికారులుగా బ్రతికిన అనామకులుగా అదృశ్యమైపోయేవారే! ఆ మాట కతనిలోని కళా హృదయం భరించలేకపోయింది. సుధాకర్‌తో తనకున్న స్నేహబంధాన్ని పూర్తిగా తెంచేసింది. రెప్పలతో ఆగిన కన్నీటి బరువుకు అతను తనివితీరా చూడాలనుకున్న త్యాగరాజు ఫోటో మసక మసకగా కనిపించింది. ''చూస్తున్నావా! మహానుభావా! నీ వారసుల బ్రతుకులు ఎంత దుర్భరంగా ఉన్నాయో!'' ఆగని కన్నీటి బొట్లు రెండు అతని కళ్ళనుండి జారిపడ్డాయి.

త్యాగయ్య ఎన్ని కష్టాలున్నా తంబురా శ్రుతిలో లీనమై మరిచిపోగలిగేవాడు. నాదోపాసనలోనే జీవిత సాఫల్యాన్ని పొంద కలిగిన ఆ మహనీయుని తలుచు కోగానే మనోహర్ మనస్సు పులకరించింది. తనకు కూడా శాంతి లభిస్తుందేమో అని తంబురాను చేతుల్లోకి తీసుకున్నాడు. తీగలు మీటేసరికి అతని మనస్సులోని అలజడి అంతా మాయమై పోయింది. అది ఒక్కక్షణం. మరుక్షణం అతని మనస్సు వికలమైపోయింది.

మధుమాల పాపాయిని సముదాయించే ప్రయత్నం చేస్తూ ఉంది. పాపాయిని లాలించే అంత ఓపికలేదేమో! మౌనంగా పాపాయిని చేతు లతో జోకొడుతోంది. అప్రయత్నంగానే తంబూరా ప్రక్కన పెట్టేశాడు. తనెంత అసమర్థుడు. కట్టు కున భార్యా, బిడ్డలకు కనీసం కడుపునిండా తిండి పెట్టలేకపోతున్నాడు. తను ఇంతవరకు ఆరా ధించిన తంబురావల్ల తనకు కల్గిన ప్రయోజనం ఏమిటి? అతనిలో ఉదయించిన ఆ ప్రశ్నకు సమాధానం తనకే లభించలేదు.

తంబురా వైపు తీక్షణంగా చూశాడు. అంతే! ఒక మెరుపులాంటి ఆలోచన! కొద్ది రోజులు తన ఆర్థిక ఇబ్బందులు తీర్చగల విలువ ఉందేమో! ఈ ఆలోచన సరి అయినదా? తను తంబురాను ఎలా సంపాదించుకున్నాడు ? పేరున్న పెద్ద సంస్థల వారు నిర్వహించిన సంగీత పోటీలో ప్రథమ బహు మతిగా వచ్చింది తనకీ తంబురా ! ఆ క్షణాన అదే తన జీవిత సాఫల్యంగా భావించాడు. మరి ఇప్పుడు తనే మాలవిస్తున్నాడు? మనోహర్‌కు దుఃఖం పొంగివచ్చింది.

''మీకోసం ఎవరో వచ్చారండీ !'' మధుమాల మాటకి ఉలిక్కిపడ్డాడు. తమాయించుకొని తన పరిస్థితి తెలియనివ్వకుండ తనకోసం వచ్చిన వారిని ఆదరంగా ఆహ్వానించాడు. వాళ్ళతో మాట్లాడు తున్నాడే కాని మనస్సు వికలంగానే ఉంది. వచ్చిన వ్యక్తులు తన కళను ప్రశంసిస్తూనే ఉన్నారు. పాపాయి ఏడిస్తే మధుమాల ప్రక్కింటికి వెళ్ళి పోయింది. ఒకప్పుడైతే తన కళను ఎవరైనా ప్రశంసిస్తూ ఉంటే మనోహర్ పరవశించి పోయేవాడు. కాని ఇపుడు అతని మనస్సులో తన వాళ్ళ ఆకలి, ఆక్రందన అతని హృదయంలో మెదులుతున్నది రెండే రూపాలు. నీరసంగా, నిస్సత్తువగా తన మధుమాల ! ఈ లోకంలోకి రావటమే తన పాపంగా తల్లడిల్లే పసికూన! మనోహర్ వచ్చినవాళ్ళతో సరిగా మాట్లాడలేకపోతున్నాడు. వచ్చినవాళ్ళు మనోహర్‌ను గురించి, అతని కళ గురించి ఎంతోసేపు మెచ్చుకోలు మాటలు [illegible] అతని మెదడులోకి చివరకు అసలు విషయాన్ని [illegible] వెళ్ళిపోయారు.

అది వినేసరికి ఎప్పటిలా అతనికి ఆనందం కలగలేదు. తనకు ఒక గాన కచేరీ ఏర్పాటు చేశారట ! తను ఇప్పుడెలా [illegible]

రాత్రి పది గంటలు దాటింది.

మనోహర్ ఇంటిముఖం పట్టాడు. అతని మనస్సు ఆనంద తరంగాలలో తేలిపోతోంది.

శీతాకాలపు శీతల వాయువులు మలయమారుతంలా తోస్తున్నాయి అతనికి. ఎముకలు కొరికే చలికి శరీరం ఒణుకుతోందో, మరి ఆనందానికే కంపిస్తోందో ఏమీ గమనించటం లేదు. మనస్సు మాత్రం అవధులులేని ఆనందపు వాకిట పరుగులు తీస్తోంది.

తను ఇప్పటివరకు కరతాళ ధ్వనుల మధ్య తేలిపోయాడు.

ప్రశంసల, అభినందనల జలధిలో ఓలలాడాడు.

"ఆహా! ఎంత తీయని అనుభూతి!" పరవళ్ళు త్రొక్కే హృదయంతో పట్టరాని ఆనందంతో ఇంట్లోకి అడుగుపెట్టాడు. గుండెల్లో పసిపాపను దాచుకొని నిద్రపోతోంది మధుమాల. నెమ్మదిగా నుదుటిమీద చెయ్యివేశాడు. ఉలిక్కిపడి లేచింది.

"నిద్రపోతున్నావా మధూ!"

"పాపాయికి తరచుగా జ్వరం వస్తోంది."

"మరి డాక్టరుకి చూపించలేకపోయావా!"

"ప్రొద్దున తీసుకు వెళ్ళానండి. తరచు జ్వరం రాకూడదు అన్నాడు. నాలుగైదు రకాల మందులు వ్రాసి ఇచ్చాడు. నాకేదో భయంగా ఉందండీ' అంది మధుమాల. 'డాక్టరుకి చూపించలేకపోయావా? అన్నంత సులువుగా, మందులు కొందాములే అనలేకపోయాడు. ఖరీదైన మందులు వాడే అవకాశం తనకు లేదు. భోజనం ముగించి ఆత్రంగా పాపాయి దగ్గరకు వెళ్ళాడు. పాపాయి ఒళ్ళు జ్వరంతో కాలిపోతోంది. తీసి గుండెకు హత్తుకున్నాడు. "బాగా జ్వరంగా ఉందే మధూ!" అన్నాడు.

పాపకు నాలుగైదు రోజులనుండి నలతగానే ఉన్న విషయం భర్తకు తెలియ నివ్వలేదు మధుమాల. అది అతని కళాసాధనకు అవరోధం కావడం ఆమెకు ఇష్టంలేదు.

"చాలా రాత్రి అయిపోయింది. ఇంక నిద్రపోండి. అన్నింటికి భగవంతుడే ఉన్నాడు" అతనికి ధైర్యం చెప్పి పాయిని తీసుకుంది. అప్రయత్నం సుఖపెట్ట కలిగేవాడు. తన వయస్సు జంటలు, చిలకా గోరింకల్లా హాయిగా ఆనందపు తోటలో విహరిస్తారు. జీవిత మాధుర్యాన్ని తనివితీరా అనుభవిస్తారు. ఒకరోజుకంటే మరొకరోజు వాళ్ళకి ఎంతో తీయదనాన్ని అందిస్తే రోజు రోజుకీ బ్రతుకు నిస్సారంగా, జీవితం చేదుగా అనిపిస్తుంది తనకు. రాత్రంతా ఆలోచనలతో గడిపాడు.

తెలతెలవారుతుండగనే పాపాయిని మనోహర్ పక్కలో పడుకోబెట్టి వంటింట్లోకి వెళ్ళిపోయింది మధుమాల. పాపాయి మనోహర్ వైపు తిరిగి జుట్టు చేతులతో పట్టుకొని ఊసులాడుతోంది. పాపాయి ఊసులతో, బోసినవ్వులతో మనోవేదనంతా మాయమైపోయిందన్నట్టు అనిపించింది అతనికి. పాపాయిని గుండెకు హత్తుకొని మమతానురాగాలు మేళవించి ముద్దుల వర్షం కురిపించాడు. పాపాయి కాస్సేపటి తర్వాత ఏడవటం మొదలుపెట్టింది.

"ఆకలికి ఏడుస్తుందేమో! పాలు పట్ట్

# జీవిత సాఫల్యం

## సత్యవాడ సోదరీమణులు

"లేదండీ! పాపాయికి పాలిస్తూ పడుకుంటే నిద్రపట్టేసింది" భర్త మాటలకు జవాబుగా అంది.

తన హృదయంలో పెల్లుబికే సంతోషం. తనను ఆదరించిన తీయని అనుభూతులు అర్ధాంగి ముందు కుమ్మరించాడు.

ఆమె కళ్ళు ఆనందంతో మెరిశాయి. "మీరు ఎంతో అదృష్టవంతులండీ! లోకాన్ని రంజింపచేసే కళ మీలో ఉంది. నిజానికి నా అదృష్టం నాదే!" మనోహర్ చుట్టూ చేతులు పెనవేస్తూ అంది.

తను ఇంతవరకు ఎంతోమంది ప్రశంసలు అందుకున్న మధుమాల ప్రశంస పులకాంకితుడ్ని చేసింది.

"మధూ! ఇదంతా శారదాదేవి కటాక్షం" గోడకు అమర్చి ఉన్న వీణాధారిణి ఫోటోకు భక్తిపూర్వకంగా నమస్కారం చేశాడు.

మధుమాల భోజనం వడ్డించింది.

భోజనం చేస్తుంటే నెమ్మదిగా అంది. "పాపకి జ్వరంగా ఉందండీ."

మనోహర్ అదిరిపడ్డాడు.

ఇంతవరకు అతని మనసులో నిండి ఉన్న ఆనందం ఒక్కసారిగా చెదిరిపోయి సుదూర తీరాలకు పారిపోతోంది.

గానే మంచంమీద వాలిపోయాడు మనోహర్. కాస్త చిరిగిన చీర పాపాయికి జాగ్రత్త కప్పుతోంది. మనోహర్‌కు బాధ అనిపించింది. పాపాయి పుట్టినప్పటినుంచి సెట్వర్ అల్లడానికి నూలు తీసుకురమ్మని మధు చెపుతూనే ఉంది చలికాలం పూర్తి కాబోతోంది. ఇప్పటికీ తన పాపాయికి మధు కోరుకున్న వెచ్చదనాన్ని ఇవ్వలేకపోయాడు. మధుబాల పాపాయిని దగ్గరకు తీసుకొని అమాయకంగా నిద్రపోతోంది. అతనికి మాత్రం ఆలోచనల అలజడికి నిద్ర రావడం లేదు. కనీసం పాపాయికి ఒక స్వెట్టరు కొనలేకపోయాడు. అసలు తనను మనసారా ప్రేమించి తనదైన మధుమాలకు మాత్రం ఏమివ్వగలుగుతున్నాడతను? తన కళను ఆరాధించి జీవితాన్ని తనతో పంచుకోవటానికి తన అర్ధాంగిగా అడుగుపెట్టిన మధుమాల ఏం చూసి వరించిందో! ఆ గానంతో ఆమెను ఏమీ సుఖపెట్టలేకపోతున్నాడు. తను ఎంతో అమూల్యమైన జీవితాన్ని పణంగా పెట్టి ఏ కళను ఆరాధిస్తున్నాడో ఆ కళవల్ల తనకు ఏమిటి ప్రయోజనం? ఇంతవరకు తను సాధించినదేమిటి? తను అందరిలా బ్రతుకు తెరువుకు ఉపయోగపడే విద్యార్జనకు కాలం వెచ్చించి ఉంటే, అప్పుడు తను, తన సర్వస్వమైన మధుమాలని ఎంతో

మధూ!" మధుమాల నిర్లిప్తంగా అందుకుంది.

ముఖం కడుక్కొని స్నానం ముగించి వచ్చాడు మనోహర్. "ఇంకా పాపాయి పూసుకోలేదేం మధూ!" మధుమాల జవాబుకు ఉలిక్కిపడ్డాడు. పాలడబ్బా అయిపోయిందని మధుమాల చెప్పిన మాట గుర్తు లేదు. ఉండిమాత్రం ఏం చేయుగలడు? పాలడబ్బా కావాలంటే చేతుల్లో పది రూపాయలు మెరవాలి. ఏమిటో తన జీవితంలో ప్రతీదీ ఒక సమస్యే. అందరూ ఫస్టు తారీకుకోసం ఎదురు చూస్తారు. ఆ అదృష్టమూ లేదు తనకు. అందరిలా ఉద్యోగమూ లేదు తనకు. జీవితం అతి సామాన్యంగా గడుపుతే మాత్రం కూడా సంపాదించలేకపోతున్నాడు. తన చిన్ననాటి స్నేహితులు అందరు ఎంతో హాయిగా, ఆనందంగా జీవితాన్ని వెళ్ళబుచ్చుతుంటే తనే ఇలా ఉన్నాడు. ఏమిటో వాళ్ళందరిలా పెద్ద పెద్ద చదువులూ, మంచి మంచి ఉద్యోగాలూ తనకు లేవు మరి. అప్పటిలో కొందరు స్నేహితులు అనేవార — "ఇంత కష్టపడి కృషి చేస్తున్నావు. ఈ సంగీతం భవిష్యత్తులో నీకేమంత ఉపకరిస్తుందని?" ఆ మాటలు తేలిగ్గా తీసుకునేవాడు. ఆలోచిస్తే వాళ్ళన్నది నిజమేననిపిస్తుంది. ఎంతో చదువుకొని డాక్టరుగానో, ఇంజనీరుగానో మరే ఉన్నత పదవిలోనో! మ్యాలు

20 ఏళ్ల బట్టి ఎరిగున్న దారులు.




# ‹ సియట్ › వారి కొత్త- 16 పీ ఆర్ నైలాన్ ట్రక్ టైర్

సియట్ 16 పీ ఆర్‌లో, దానికే గల ప్రత్యేకతలు— ఎక్కువ మైలేజి నివ్వడం, చల్లగా నడవడం, గట్టిదనంలో అన్నిటికంటె ముందడుగు వేయడం. కారణం:

- ట్రెడ్‌కి రెండు పొరల రబ్బరు కాంపౌండ్: బయటి భాగంలో గట్టిదైన, రబ్బరు పొర, ఎక్కువలో ఎక్కువ మైలేజి నివ్వడం కోసం. లోపల భాగంలో మెత్తనైన, సాగ గలిగే రబ్బరు పొర— ఎక్కువలో ఎక్కువ చల్లగా నడిచేందు కోసం.
- ప్రత్యేకమైన ట్రెడ్ డిజైను: సైడ్ వాల్‌కి ప్రత్యేకమైన బట్రెస్ మరియు 'లగ్'ల మధ్య ఎక్కువ వెడల్పు- ఎక్కువలో ఎక్కువగా చల్లగా నడిచేందుకోసం.
- మొదటి సారిగా ఒక ప్రత్యేకమైన ట్రెడ్ వేర్ ఇండికేటర్.

‹ సియట్ ›

# హై-క్రాస్-లగ్ 80

## సర్వోత్తమమైన ట్రక్ టైర్ మాత్రమే వాడాలనుకునే వారికోసం

ULKA-CT-790 TEL

**21—5—80**

కూడా సగటు ఆడది కదా!" నవ్వుకున్నాను.

"ఏమిటి నవ్వుతున్నారు?"

నేననుకున్నది చెప్పేస్తే ఇంకేమైనా ఉందా? అందుకే టాపిక్ మార్చే ఉద్దేశంతో "కొన్ని జోకులు ఏ వేళప్పుడు తలంపుకొచ్చినా గొప్పగా నవ్విస్తాయి" అన్నాను.

"మీరే నవ్వేసుకోపోతే చెప్పకూడదూ?" అంది.

ఎక్కడో చదివిన జోకు గుర్తు తెచ్చుకుని చెప్పాను "ఇద్దరు వ్యక్తులు రోడ్డు మీద కల్సుకున్నారు.

'ఏమండీ బజారుకా?' అని అడిగాడు మొదటి వ్యక్తి రెండవతన్ని.

రెండవ వ్యక్తి బుర్ర అడ్డంగా వూపి "అబ్బే లేదండీ బజారుదాకానే" అన్నాడు.

"సంచీ తీసుకుని వెళ్తుంటే బజారుకేమో అనుకున్నా" మొదటి వ్యక్తి.

"అబ్బే లేదండీ బజారుకు గదా అని సంచీ పుచ్చుకుని బయలు దేరా' అని వెళ్ళిపోయాడు రెండో వ్యక్తి.

చెప్పి నవ్వాను.

"ఏమోబాబూ! నాకు మాత్రం నవ్వు రావటం లేదు"

"వాళ్ళెవరో తెలుసా?"

"ఏమో?"

"ఇద్దరూ చెవిటి మాలోకమే" అని మళ్ళి చెప్పాను జోకంతా.

కొంగు అడ్డం పెట్టుకుని నవ్విం దీసారి. నేనూ శృతి కలిపాను.

కాసేపు వాళ్ళ ఇంట్లో మా ముగ్గురి జరుగుతున్న సంభాషణలు, తర్వాత ఆమె పెళ్ళి గురించి తల్లిదండ్రుల పోకడ ఎలా ఉందీ చెప్పి ఆ తర్వాత ఆమె కాలేజీ విషయాల మీదకు మళ్ళించింది టాపిక్.

మాటల్లోనే మా ఇద్దరి మధ్యా ఉన్న వెలుగును కాస్త చీకటి మింగేసింది.

"ఇక పోదాం" అంది.

"సరే" అని లేచాను.

సర్కిల్ వరకూ కలిసి నడిచాం. అక్కడినుండి ఆమె సరాసరి ఇంటికెళ్ళిపోవటం, నేను చుట్టూ తిరిగి కాస్త కాస్త ఆలస్యంగా వెళ్ళడం పరిపాటి. మా మీద ఎవరికీ అనుమానం కలగకుండా ఈ పద్ధతి మొదలు పెట్టాం.

గుడ్‌నైట్ చెప్పుకుని విడిపోయాం. ఆమె సందు మలుపు తిరిగేవరకూ నేనలా చూస్తూనే నిలబడ్డాను. ఇక ఆమెను ఇంతలో చూడలేనేమో అన్నంత కాంక్షతో.

ఇంటికి వెళ్ళగానే ఎదురొస్తుంది ఆమె. అయినా ఆ చూపులు వేరు. ఆ చూపుల్లో బాసలు తప్ప ఇద్దరి మధ్యా భాష ఉండదు కదా! జీవితం చాలా గమ్మత్తుగా ఉంది, ముఖ్యంగా శకుంతల ప్రణయంతో ప్రారంభమైన ఈ అధ్యాయంతో!

**జూలై —18**

ఈ రోజు మళ్ళీ శకుంతలను కలిశాను. ఆమెను కలవటం కాకతాళీయంగా జరిగింది.



నాహా్రగే. . ."

ఫోటో — యస్. పాల్‌బబ్

ఆఫీసు నుండి సరాసరి మిమిక్రీ మిత్రుడు గిరిధర్ ఇంటికి వెళ్ళాను. వాళ్ళ ఇల్లు బసంత్ టాకీసు దగ్గర ఉంది. అక్కడ నుండి తిరిగి కాలి నడకన వచ్చేస్తుంటే రెడ్డీ కాలేజీ నుండి వస్తూ ఆమె కూడా అపుడే మలుపు తిరిగింది. కళ్ళూ కళ్ళూ కలిశాయి. నా కాళ్ళకు కళ్ళెం పడటంతో పక్కకు ఆగి నిలబడ్డాను.

ఆమెతో మరో ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. అందుకే కాబోలు నన్ను చూసి నవ్వి వూరుకుంది. ఆ నవ్వులకి 'మన గుట్టు రట్టు చేయవద్దన్న' అభ్యర్థన కన్పించింది నాకు. వాళ్ళతో ఏమీ సంబంధం లేనట్టు నడక సాగించాను. నారాయణగూడాలో మలుపు తిరుగుతూ వాళ్ళిద్దరికీ గుడ్‌బై చెప్పేసి నా దగ్గరకు నడిచింది.

సాయంత్రం మూలాన రోడ్డు చాలా రద్దీగా ఉంది. శకుంతల ఏ మాత్రం బెరుకులేకుండా మాట్లాడుతూ నవ్వుతూ నాతో నడుస్తుంటే నాకు ఒక ప్రక్క మహాసామ్రాజ్యం జయించినట్టు మరోపక్క ఎవరికంటైనా పడితే పరిణామాలు ఏ విధంగా ఉంటాయో అన్న శంకగానూ ఉంది. సుధా హోటల్ వచ్చేసింది. లెక్కప్రకారం ఆమె మలుపు తిరిగి వెళ్ళిపోవాలి. నేను కాస్త ఆలస్యంగా ఇల్లు చేరుకోవాలి. కానీ ఆమె అక్కడ మలుపు తిరగకుండానే "అలా పైకి వెళ్ళి వెళదాం" అనటంతో మంత్రముగ్ధుడిలా అనుసరించాను.

పోస్టాఫీసు దగ్గర సందు మలుపు తిరిగాం. హమ్మయ్య! అనుకున్నాను. ఇంతసేపు ఏమైనా మాట్లాడుకున్నా ఒకరికొకరిది విన్పించనంత రణగొణ ధ్వని.

ఏదో చెప్పటానికన్నట్టు నోరు విప్పబోయింది శకుంతల. అపుడే ప్రక్క సందులో నుండి మలుపు తిరిగి మాకు ఎదురుగా వస్తున్న ముగ్గుర్ని చూపించి, నావైపు కొంచెం బెదురుగా చూసి "ఈ వెధవలే మొన్న పార్కు దగ్గర. . ." అని వాక్యం పూర్తి చేయలేదు.

ఇంతలో వాళ్ళు మాకు మరీ దగ్గరగా వచ్చారు. వాళ్ళల్లో ఒకడు ఈల వేశాడు. మిగతా ఇద్దరు పగలబడి నవ్వారు.

అంతవరకూ మాకు ఎదురుగా వస్తున్న వాళ్ళల్లా, మమ్మల్ని కొంచెం దాటి వెంటనే వెనక్కి తిరిగి మమ్మల్ని ఫాలో కావటం ప్రారంభించారు.

వెనకనుండీ కామెంట్సూ, నవ్వులూ.

చాలా సంకటంగా తయారయింది నా పరిస్థితి.

ఆంజనేయస్వామి గుడివరకూ వచ్చేశాం. ఎడంచేతివైపు తిరిగితే ఇంటికెళ్ళిపోవచ్చు. కానీ వాళ్ళకు భయపడి పారిపోయినట్టుండటం ఆమెకిష్టం లేదు కాబోలు వాళ్ళ నేమాత్రం పట్టించుకోనట్టు ముందుకే దారి తీసింది శకుంతల. నేనూ ఆమెను అనుసరించాను. వాళ్ళ అస్తిత్వానికి ప్రాముఖ్యం ఇచ్చినట్టు ఉండకూడదని ఏదో చెప్పాలనుకున్నాను. నోరు పెగలలేదు.

వాళ్ళు మమ్మల్ని వెంబడించడం మానలేదు.

నాకు గొంతు తడారిపోయింది.


**(సశేషం)**

ఆశతో మనసు ఉవ్విళ్ళూరుతున్నది.

చిన్నప్పటినుంచీకూడా అనూరాధకు స్నేహితులు తక్కువేను. కాలేజీలో చేరాకైనా ఒకరో ఇద్దరో తప్పించి చెప్పుకో తగ్గ స్నేహితులు లేరు. ఇక్కడ కొచ్చి రెన్నెల్లు అయినా ఎవరితోనూ పరిచయం పెంచుకోలేదు తను.

అన్నయ్య చెప్పిన ఆఫీసుకి వెళ్ళి రావడం, అన్నయ్య పిల్లలతో కలిసి కాస్సేపు సరదాగా కబుర్లు చెప్పు కోవడం, వాళ్ళని దగ్గర కూర్చో పెట్టుకుని చదివించ డం. వాళ్ళు స్కూళ్ళ కెళ్ళిపోతేరేడియో ప్రోగ్రామ్స్ వినడం, పుస్తకాలు చదవడం, ఎప్పుడన్నా సరదా పుట్టి అన్నయ్యా, వదినలతో కలిసి సినిమాకో, షికారుకో వెళ్ళి రావడం, రాత్రి వేళల్లో టి. వి. —ఇదే దిన చర్యతో రోజులు క్షణాల్లా గడిచి పోతున్నవి అనేకు.

బస్సు దిగి ఇంటివైపు అడుగులు వేస్తున్న అనూరాధకు హటాత్తుగా ఒక ఆలోచన వచ్చింది. వేళకు భోంచేస్తూ, హాయిగా చదువుతూ నిద్ర పోతూ ఆనందంగా తిరుగుతూ ఇలా ఎన్నిరోజులు గడుస్తాయి నాకు. ఈరోజే అన్నయ్యను గట్టిగా చెప్తాను, 'నాకు ఉద్యోగం చూసి పెడతావా? లేక రెక్కలు తిన్నగా ఇంటికి చేసుకోమంటావా?'' అని, ''లేదమ్మా నేనూ ఆ పనిమీదే ఉన్నాను. నువ్వూ చూస్తున్నావుగా, చిన్న 'వ్యూసు' పనికి కూడా ఎన్ని రికమండేషన్లో నని' అని పాత పాటే మొదలు పెడతాడు. అందుకే వచ్చి చాలా రోజులయ్యింది. అమ్మని చూసి తొందరగా వచ్చేస్తాను. అన్నయ్యా అని బండెక్కుతాను. ఆ తర్వాత నా ప్రయత్నం నా కెలాగూ ఉంది' అనుకుంది. అలా అను కున్నాకే ఆమె మనసు కాస్త శాంతించింది.



* * *

మర్నాడు అనూరాధ నిద్ర మంచంమీంచి లేస్తూనే తన నిర్ణయం చెప్పింది భాస్కరరావుతో. అది వింటూనే అతను తెల్లబోయాడు.

ఇన్నాళ్ళూ లేని ఉద్యోగం ఇప్పుడెందుకొచ్చి దీ అన్నట్లు చూశాడు. అతను ప్రయత్నిస్తే అనూరాధకు చిన్న ఉద్యోగమైనా దొరక్కపోదు కాని అతని ప్రయత్నం మరో పనిమీద పడింది. అనూరాధ తల్లి కూతురికి తెలియకుండా అతనికి ఉత్తరం రాసింది, ''ఎలాగైనా దానికి ఒక సంబంధం చూసి పెళ్ళిచేసే బాధ్యత నీదేను. అది నా మాట వినదు. నేను చూస్తే ఒంటరి ఆడదాన్ని పెళ్ళికొడుకులను చూసి దాని పెళ్ళి చేయగల శక్తి నా దగ్గరలేదు కనుక నీ తోడబుట్టినది దానిలాగే భావించి దాని పెళ్ళి నీవే జరిపించాలి, ఆ నమ్మకంతోనే పిల్లను నీ దగ్గరకు పంపిస్తూ ఉన్నాను, దాని ఉద్యోగం మాట ఎలా ఉన్నా దాని నెత్తిమీద ఆ నాలుగక్షింతలూ నీ చేతి మీదుగా పడాలి'' అంటూ.

అందుకే 'ఉద్యోగం ప్రయత్నంలోనే ఉన్నా నమ్మా' అని అనూరాధను జోకొడుతూనే సంబంధాలవేట ప్రారంభించాడు. అతనికి చెల్లె లంటూ ఉన్నది అనూరాధేను. తల్లి చిన్నప్పుడే చనిపోతే తండ్రి మళ్ళీ పెళ్ళి చేసుకుని భార్యా బాధ్యతలు, కొడుకు ఉన్నాడు వాడి మంచి చెడ్డలు చూడాల్సిన బాధ్యత నాదేను' అనే ఆలోచన విస్మరిస్తే రత్నం పిన్ని తనని పెంచి పెద్ద చేసింది. ఈనాడు ఇంత ఉచ్చస్థితిలో తను ఉండగలిగేడంటే అదంతా రత్నం పిన్ని చలవేను. ఆ పిన్ని ఋణం తీర్చుకోవాలంటే అనూరాధకు మంచి సంబంధం చూసి పెళ్ళి చేయాలి' అని ఆరోజే అనుకున్నాడు. అను కున్నట్లుగానే అడపా దడపా ఏవో సంబంధాలు చూస్తూనే ఉన్నాడు కాని అతనికి ఏదీ నచ్చడం లేదు. రెండు రోజుల కొకసారి తన జాబ్ గురించి అడుగుతూనే ఉంటుంది అనూరాధ. 'అక్కడ కెళ్ళాను, ఇక్కడ కెళ్ళాను' నువ్వు కాస్త రికమండ్ చెయ్ అన్నయ్యా అంటుంది అనూరాధ. అసలు అక్కడికి తను వెళ్ళి ఉంటేకదా జాబ్ దొరకడానికి.

''అలాగే ఆలోచిద్దాం ఇవ్వాళే'' అంటాడు సీరియస్‌గా. ఎప్పుడైతే అనూరాధ సీరియస్‌గా చెప్పిందో, అతనిలో ఆతృత బైలుదేరింది. మధ్యాహ్నం లంచ్ టైమ్‌లో ఒకర్ని చూట్టానికి వెళ్ళాడు. అతని గురించి వాళ్ళ ఆఫీసులోనే ఒకరు చెప్పారు ''మా తాలూకాడే ఒకడు ఫలాని ఆఫీసులో పని చేస్తున్నాడు. ముందు మీరెళ్ళి అతన్ని చూసిరండి, మీకు నచ్చితే ఇంటికి పిలిపించి అమ్మాయిని చూపిద్దురు గాని, వాళ్ళకి పెద్దగా కట్నం ఆశలేదు. అమ్మాయి గ్రాడ్యుయేట్ అవుతే చాలు, కను ముక్కుతీరు లక్షణంగా ఉంటే చాలు'' అన్నారు అని. ఆ మాటని మనసులో పెట్టుకుని, మధ్యాహ్నం బైలుదేరాడు కుర్రాడిని చూట్టానికి. భాస్కరరావు, తను ఫలాన అని చెప్పకుండా వెళ్ళి అతన్ని చూశాడు. అతను భాస్కరరావుకి నచ్చాడు, ఆకారంలోనేగాక, ఉద్యోగం కూడా మంచిదే అనుకున్నాడు. ముందు ముందు పైకి వెళ్ళే అవకాశం ఉంది. బంధుత్వాలు తిరగేసుకుంటే అతను తన భార్యకు తమ్ముడు వరుస అవుతాడుఅని తెలిసింది.

''ఆదివారం మా ఇంటికి రండి. మా అక్కను చూసి వెళ్దురు గాని'' అని ఆహ్వానించాడు, అడ్రసిచ్చి. అందుకతను ఆనందంగా ఒప్పుకున్నాడు. భాస్కరరావు పైకి చెప్పకపోయినా అతని మాటలో ధోరణినిబట్టి అతని అంతర్యం గ్రహించి మనసు లోనే నవ్వుకున్నాడు అతను. పెళ్ళికానివాడు తను.

చదువు, అందం, ఉద్యోగం అన్నీ ఉన్నాయి. తనకు పెళ్ళి కావాల్సిన అమ్మాయిలు గల తండ్రులు, అన్నయ్యలు చుట్టూ తిరగడంలో ఆశ్చర్యం ఏముంది? ఇన్నాళ్ళూ చదువంటూ, ఉద్యోగం అంటూ పెళ్ళి చూపుల్ని దూరం చేశాడు. ఇకనైనా నచ్చిన అమ్మాయి దొరికితే పెళ్ళి చేసుకుని జీవితంలో సెటిలై పోవాలని అతనికీ ఉంది మనసులో. అందుకే ఈమధ్య ఎవరు పిలిచినా వెళ్ళి అమ్మాయిలను చూసి వస్తున్నాడు. నచ్చలేదని కబురు చేస్తు న్నాడు. అలాగే ఇతని ఆహ్వానాన్ని కూడా స్వీక రించి వెళ్ళి ఆ అమ్మాయిని చూసి వచ్చి 'నచ్చ లేదు మీ అమ్మాయి, మరో సంబంధం చూసు కోండి' అని కబురు చేస్తేసరి అనుకున్నాడు. భాస్కరరావు ఇచ్చిన అడ్రస్ కాగితం జేబులో పెట్టుకున్నాడు. తన పేరు జగదీష్ అని చెప్పాడు అతనితో.

ఈ సంబంధం ఖాయమైతే తన ప్రయత్నం ఫలించినట్లే, రత్నం పిన్ని సంతృప్తి పడుతుంది, అనూరాధ సంతోషపడుతుంది' అనుకున్నాడు భాస్కరరావు.

ఆదివారం ఉదయమే భార్యతో చెప్పాడతను 'ఈరోజు మనింటికి ఒక అతిథి వస్తాను. కాఫీ, టిఫిన్ బ్రహ్మాండంగా ఉండాలి' అని

''ఏదైనా విశేషం ఉందా?'' నవ్వుతూ అడిగింది మనోరమ.

''విశేషం అనుకుంటే విశేషమేను. ఒకరకంగా పెళ్ళిచూపులనుకో.''

''ఎవరికీ మీకా? నాకా? పెళ్ళయి పదేళ్ళయినా ఇంకా పెళ్ళి చూపుల భ్రాంతి పోలేదులా ఉంది మీకు'' కొంటెగా నవ్విందామె. భాస్కరరావు, ఆమె ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. మనోరమ అప్పుడు మ్యూజిక్ ఫైనల్లో ఉంది. వాళ్ళ మేడ మీద గదుల్లో ఒక రూము అద్దెకు తీసుకుని, హోటల్లో భోంచేస్తూ ఉండేవాడు భాస్కర్,

తాజా వార్తలకు

ఆంధ్రప్రభ దినపత్రిక

చదవండి



చదవండి ! చదివించండి !!

శ్రీ కవితావారి కొత్త నవలలు

| | | |
|---|---|---|
| సునీతా ఓ సునీతా! ("ఆంధ్రజ్యోతి" వారపత్రిక సీరియల్ నవల) | శ్రీమతి హజరా | 12—50 |
| వెలిగే దీపం | " | 6—00 |
| కన్నె మనసు | వై. జి. భవాని | 11—00 |
| జీవితంలో ఒక భాగ మిది | " | 11—00 |
| రాగానుబంధాలు | " | 11—00 |
| కార్తీక దీపాలు | కాకాని కమల | 8—00 |
| కళ్యాణ చక్రం | శ్రీ రాణి | 12—50 |
| నవ జీవనం | వాణి | 6—00 |
| ముళ్ళ గులాబి | ఇచ్ఛాపురపు జగన్నాథరావు | 6—00 |
| పగటి నక్షత్రాలు | " | 8—00 |
| కాంచన గంగ | చిట్టిబాబు | 12—50 |

పూర్తి సెటు కావలసిన వారు రు. 5 లు తగ్గించి M.O. పంపితే పోసు ఖర్చులు మేమే భరించి రిజిస్టరు పోసులో పంపుతాము మీకు ఏ ఒకటి రెండు నవలలు కావలసిన M.O. పంపండి పోసేజికి V.P.P. చేయగలం

శ్రీ కవితా పబ్లికేషన్స్

మ్యూజియం రోడ్డు, విజయవాడ 2



నల్లులా?

RADEUS/R.T-3


వాడకానికి- తయారుగాఉన్న

కొత్త

టిక్-20 ®

నల్లులను తక్షణమే నాశనం చేస్తుంది

డబ్బును ఆదాచేయండి. నల్లులను చంపు దీనికి కిరసిను అక్కర్లేదు. అతి సులభం!




రాలిస్ ఇండియా వారి ఉత్పాదన

కొనండి టిక్-20 నేడే—నిద్రపొండి హాయిగా ఈ రాత్రి


అతనికి మనోరమ నచ్చడి, విషయం ఎంతో వచ్చి పెళ్ళంటూ చేసుకుంటే ఆ అమ్మాయినే చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. అదృష్టవశాత్తూ ఇద్దరి కులాలు ఒకటే అయ్యాయి కనుక ఇక సమస్యలంటూ ఉత్పన్నమః లేదు. ఒకరోజు మనోరమ స్కూలునుంచి త్వరగా రాలేదు. చీకటి పడక ముందే ఇంటికి వచ్చేసే కూతురు ఆరోజు దీపాలు పెట్టినా రాకపోయేసరికి తల్లి చాల భయపడింది. మనోరమ తండ్రి సేల్స్ రిప్రజెంటేటివ్ గనుక నెలకు ఇరవై రోజులు టూర్‌లోనే ఉండేవాడు. ఆరోజు అతను టూర్‌మీదే ఉన్నాడు. అమ్మాయి కోసం వెళ్ళేవాళ్ళు లేక అప్పుడే ఆఫీసు నుంచి వచ్చిన భాస్కరరావునిపిలిచి అమ్మాయింకారాలేదు—శ్రమ అనుకోకుండా వెళ్ళి దాన్ని కాస్త వెతికి తీసుకురా బాబూ' అని పురమాయించింది తల్లి.

మనోరమ ఇంకా ఇంటికి రాలేదని తెలిసి అతనూ ఖంగారుపడ్డాడు. వెంటనే ఆమె చదువుకునే స్కూలుకి బైలుదేరి వెళ్ళాడు. స్కూలు బైటే ఎదురుపడింది మనోరమ. స్కూల్లో ఏదో మీటింగు ఉంటే ఆలస్యమైపోయిందిట. ఇంటికి వెళ్ళడం ఎలాగా? అని తటపటాయిస్తుంటే భాస్కరరావు కనిపించేసరికి ఆమెకు భయంపోయి ధైర్యం చోటు చేసుకుంది. ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటూ ఇంటి ముఖం పట్టారు. ఆ సమయంలోనే భాస్కరరావు తన మనసులో మాట బైట పెట్టేశాడు. చివరగా ఒకమాట అన్నాడు—'నన్ను చేసుకోవడం నీకు మనస్ఫూర్తిగా ఇష్టమైతేనే, నేను మీ వాళ్ళను సంప్రదించి మన పెళ్ళికి ఒప్పిస్తాను' అని. అతన్ని 'నాకిష్టం లేదు నిన్ను చేసుకోవడం' అని తిరస్కరించడానికి ఏ ఆధారమూ కనిపించలేదు మనోరమకు. అమ్మా వాళ్ళు ఎంత వెతికినా ఇంతకన్న మంచి సంబంధం చేసుకురాగలరా? కాళ్ళ దగ్గర కొచ్చిన సంబంధం, కాదనుకుంటే ఇంతకన్న మంచి సంబంధం వస్తుందో, రాదో?' అనే దూరదృష్టితో 'మీరంటే నాకూ ఇష్టమేను, చేసుకుంటే మిమ్మల్నే చేసుకుంటాను' అని మాట ఇచ్చింది.

మనోరమ తల్లికి కూతుర్ని బాగా చదివించాలని, కూతురిచేత ఉద్యోగం చేయించాలని అభిలాష. కాని కూతురు "నాకింక చదువుకోవాలనిలేదమ్మా, మేడమీద గదిలో ఉంటున్న భాస్కరరావుగారు, నేనూ పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకున్నాము మీ పెద్దవాళ్ళు మా మనసు తెలుసుకుని మా వివాహం జరిపిస్తే మేము చాల ఆనందిస్తాము. మీ పెద్దవాళ్ళను అభినందిస్తాము. ఒకవేళ మీరు ఒప్పుకోకపోయినా మా పెళ్ళి ఆగదు. మిమ్మల్ని ఎదిరించి పెళ్ళి చేసుకోవలసి వచ్చిందనే దిగులే నాకు మిగులుతుంది అని ఒక చీటీరాసి తల్లి చీర మడతలమీద పెట్టింది. అది చదివి తలి తెల్లబోయింది. తర్వాత ఆలోచించి వాళ్ళ పెళ్ళి చేయడానికే నిర్ణయించుకుంది.

ఆ తర్వాత ఒక శుభముహూర్తం చూసి, మనోరమ, భాస్కరరావు వివాహం ఆయ్యిందని ఏ వారు ఎలా నీ పెళ్ళిచూపులు లే డా, ఆర్భాటాలు లేకుండా ఆతి సింపుల్‌గా వివాహం జరిగిపోయింది వాళ్ళ పెళ్ళి.

అప్పుడప్పుడు భాస్కరావు అంటుంటాడ "ఎంచక్కా పెళ్ళి చూపులకెళ్ళి, అమ్మా నాన్నలకు నచ్చిన సంబంధం చేసుకుంటే ఎంత బాగుంటుందో?' అని.

"అవును నేను కూడా పెళ్ళి చూపులకోసం వచ్చిన అబ్బాయిని, సిగ్గుపడుతూ దొంగచూపుల చూసి, స్నేహితురాళ్ళు 'నీకాబోయే మొగుడు మంచి పర్సనాలిటీతో చాలా బాగున్నాడే' అని పొగుడుతుంటే, ఆ పొగడ్తలు వింటూ నన్ను నేను మరిచిపోతూ పెళ్ళిపీటలమీద కూర్చునే దాన్ని వ్ ప్రేమలోపడి బంగారంలాంటి అవకాశాన్ని చేజార్చుకున్నాను" అంటుంది మనోరమ అల్లరిగా నవ్వుతూ.

భార్య మాటలకు నవ్వుతూ "అనూరాధకోసం ఒక సంబంధం చూశాను కాని ఈ సంగతి అనూకి తెలియకూడదు. ఒక ఫ్రెండుగా పరిచయం చేస్తాను. అలా చేసే సిగ్గూ, సంకోచాలు లేకుండా ఫ్రీగా మాట్లాడగలుగుతుంది. తర్వాత ఇద్దరి ఇష్టాలు తెలుసుకుని, 'పిన్నికి ఉత్తరం రాస్తాను' అల్లుడిని చూ ట్టవికిరా' అని, పిన్నిరావడం అబ్బాయిని చూసి ఓ. కె. చేయడం. తర్వాత "పెళ్ళి" ఉత్సాహంగా అన్నాడు.

"మీ ప్లాను బ్రహ్మాండంగా ఉందండీ" భర్త తెలివిని మెచ్చుకుంది మనోరమ.

ఎనిమిది గంటలకు వచ్చాడు జగదీష్ ట్రిమ్‌గా తయారయ్యి.

అప్పటికే లేచి స్నానంచేసి తల దువ్వుకుని మంచి చీర కట్టుకుని ఫ్రెష్‌గా తయారయ్యింది అనూరాధ.


రేడియోలో భక్తిరంజని వస్తుండగానే అనూరాధని లేపేసింది మనోరమ. "పడుకున్నది చాలు గాని త్వరగా లేచి తయారవ్వు. మీ అన్నయ్య ఫ్రెండు ఒకరు వస్తున్నారట మనింటికి" అంటూ.

"అన్నయ్య ఫ్రెండొస్తే నేనెందుకూ లేవడం? తయారవ్వడం ఎందుకు?" ముఖం చిట్లించి విసుక్కుంది అనూరాధ

"అదేమో నాకు తెలియదు బాబూ! మీ అన్నయ్యనే అడుగు." రుసరుసలాడుతూ వెళ్ళి పోయింది మనోరమ.

'బహుశా నా ఉద్యోగం గురించి, ఆయనతో సంప్రదించడానికి పిలిపించి ఉంటాడు అన్నయ్య అని సమాధానం చెప్పుకుని లేచి చకచక తయారయ్యింది అనూరాధ.

జగదీష్‌ని ఆదరంగా ఆహ్వానించారు దంపతులు. అతను కాఫీ టిఫిన్‌లు తీసుకున్నాక అనూరాధను తీసుకెళ్ళి 'మా కజిన్' అంటూ పరిచయం చేశాడు. తలెత్తి ఒకర్నొకరు చూసుకున్న అనూరాధ, జగదీష్‌లు షాక్ తగిలినట్లు ఒకేసారి ఉలిక్కి పడ్డారు. నాలుగురోజుల క్రితం బస్టాండులో కనిపించినవాడు. ఆరేళ్ళ క్రితం తనని చూట్టానికి వచ్చి, తను నచ్చలేదు అని కబురుచేసిన వ్యక్తేనా అతను! కళ్ళు వెడల్పు చేసుకుని అతన్నే చూడ సాగింది. అంతేగాని అతను నమస్కారంచేస్తే ప్రతి నమస్కారం చేయాలనే జ్ఞానం కూడా లేదు ఆమెకు.




'నీవేనా...'అనే భావంతో నవ్వుతూ ఆమె వైపు చూశాడు.

అనూరాధ బియ్యేవరకు చదువుకుందని ప్రస్తుతం ఉద్యోగాన్వేషణలో ఉందని చెప్పాడు భాస్కర్.

"ఈ రోజుల్లో చదువుకున్న అమ్మాయిలంతా ఇంతే కదా, ముందు "మేమూ చదువుకుంటాము అంటారు గ్రాడ్యుయేషన్‌కాగానే "ఇంత చదువు చదివి ఖాళీగా ఎందుకు కూర్చోవాలి'? అనే ఆలోచనతో కొందరు, ఆర్థికంగా కుటుంబానికింత సహాయకారిగా ఉండాలనే తపనతో కొందరు కేవలం 'షో'కోసం, కాలక్షేపంకోసం కొందరు ఉద్యోగాలకోసం ఎగబడుతూ మగవాళ్ళతో పోటీ చేయడం సర్వసామాన్యమైపోయిందండీ" అన్నాడు జగదీష్ నవ్వుతూ.

"అవును అంతే" అతని మాటకి వహోర్మ పలికేడు భాస్కర్.

"ఏమిటన్నయ్యా నువ్వు కూడ ఆయనతో ఏకీభవిస్తున్నావా మీ మగబుద్ధిమాత్రంపోనిచ్చుకో లేదన్నయ్యా" అనూరాధ బుంగమూతి పెట్టింది.

ఆ మాటకి అంతా నవ్వేశారు. జగదీష్ ఏవో అడగడం, అనూరాధ సమాధానం చెప్పడం, మధ్య మధ్య వాళ్ళ సంభాషణలో భాస్కర్ కూడా పాలుపంచుకోవడం, ఇలా రెండుగంటలు ఈజీగా గడిచిపోయాయి. ఆ కబుర్లల్లో కాలేజీ విషయాలు మొదలు, అసంఖ్యాకంగా వెలువడుతున్న పత్రికా సాహిత్యం, నేటి సినిమాలు, వాటిల్లోని అసభ్యత, అశ్లీలత మొదలైన అంశాలెన్నో దొర్లిపోయాయి.

భోజనం కూడా అక్కడే కానిచ్చి ఇంటికి బైలుదేరాడు జగదీష్. "ఈరోజు చాల హాపీగా గడిచింది. మీరంతా మా ఇంటికి తప్పకుండా రావాలి" అని వాళ్ళందరినీ, అనూరాధతో సహా ఆహ్వానించి వెళ్ళిపోయాడు.

"అతనిమీద నీ అభిప్రాయం ఏమిటమ్మా? మంచివాడిలానే ఉన్నాడుకదూ?" అనూరాధ ముఖంలోకి పరికిలనగా చూస్తూ అడిగాడు భాస్కరం.

"అబ్బాయి చాల మంచివాడు. మాటకారి కూడా నండి. మన అనూకి జోడీగా సరిగ్గా సరిపోతాడు. మరి మీ చెల్లెమ్మ అభిప్రాయం ఎలా ఉందోగాని" మనోరమ ఆడబిడ్డవైపు కొంటెగా చూసి నవ్వింది.

"వదినా! ఇప్పుడంటే అన్నావు గాని, మరెప్పుడూ అనకు! అన్నయ్యకోసం వచ్చినవాళ్ళంతా ఎర్రగా, బుర్రగా, మాటకారిగా కనిపించేసరికి వాళ్ళని పెళ్ళాడేయడమేనా? అవతలవారి అభిప్రాయాలతో పనిలేదా?" అనూరాధ ముఖం కోపంతో జేవురించింది.

"అతనికేం లోటు ఉంది? పొడవుగా, అందంగా ఉన్నాడు. చేసే ఉద్యోగం కూడా మంచిదేను. అటువంటప్పుడు ఇంక సందేహించే పనేమిటి?"

"పొడవుగా, అందంగా ఉన్నంతలోనే ఒక ఆడపిల్లకు నచ్చాలనే రూలు ఉందా? మీ దృష్టిలో అందానికి నిర్వచనం అదే అయితే నా దృష్టిలో అటువంటి ఆ దానికి విలువేలేదు— తెలిసిందా? అతను సరదాగ మాట్లాడాడు. నేనూ మాట్లాడేను. అంతే, అంతవరకే, అంతకుమించి పైకి వెళ్ళాలనే ఉబలాటం లేదు నాకు" ఆ కొన్ని మాటల్లోనూ, తన మనసులోని ఉద్వేగాన్ని వ్యక్తంచేసి త్వరత్వరగా ఎవరో తరుముకొస్తున్నట్లు వెళ్ళిపోయింది అనూరాధ.

తనకు అతను నచ్చలేదు అనే మాట భాస్కర్‌కి అశనిపాతంలా తోచింది. పిచ్చిపిల్ల తనకేం కావాలో తనే తెలుసుకోలేకపోతున్నది అనుకున్నాడు బాధగా.

జగదీష్ రమ్మన్నాడు కదా ఒకసారి వాళ్ళింటికి వెళ్ళినస్తే, అతని తల్లితోకూడా మాట్లాడిరావచ్చు" అనుకున్న భాస్కర్ ఒక ఆదివారం వాళ్ళింటికి ప్రయాణం నిర్ణయించాడు. "వెళితే మీరువెళ్ళండి. నేను రాను. ఇంటి దగ్గర ఉండి బాబుని, బేబీని చూస్తాను" అంది అనూరాధ. "వాళ్ళ నెందుకూ ఉంచడం? వాళ్ళని కూడా మన వెంట తీసుకెళ్దాము" అని మనోరమ అన్నా అక్కడికి వెళ్ళడాని మాత్రం ఒప్పుకోలేదు. అసలు మనిషే లేనప్పుడు వెళ్ళి లాభం ఏమిటి అనే భావంతో మనోరమా వెళ్ళలేదు. భాస్కర్ మాత్రం వెళ్ళివచ్చి జగదీష్ తల్లిని ఒకేలా మెచ్చుకోవడం మొదలు పెట్టాడు. "ఆ ఇంటి కోడలుగా వెళ్ళే అమ్మాయి చాల అదృష్టవంతురాలు. ఆవిడ లాంటి అత్తగారు దొరకడమంటే మాటలు కాదు" అంటూ పొగిడి కొట్టేశాడు. అన్నగారు ఎంత కష్టం చినా ఆ మాటలు తనకి సంబంధించినవి కావులే అన్నట్లు మవునంగా ఉండిపోయిం దామె.

ఒక సాయంకాలం భార్య బిడ్డల్ని తీసుకుని

ఒక మిత్రుడి ఇంటికి వెళ్ళాడు భాస్కర్. ఏదో పార్టీ అంటూ సుముఖ పరిచయమున్నా లేని చోటికి వెళ్ళడం ఇష్టంలేక అనూరాధ ఇంట్లోనే ఉండిపోయింది.

అప్పుడు వచ్చాడు జగదీష్. వస్తూ వస్తూ పూలు, పళ్ళు కూడా తెచ్చాడు. అన్నయ్య లేడుకదా వెంటనే వెళ్ళిపోతాడేమో అనుకుంది. కాని అతను అప్పుడే వెళ్ళేలా కనిపించలేదు. "మీ అన్నయ్యలేక పోతే నేం, మీరున్నారుగా, కబుర్లు చెప్పడానికి" అన్నట్లు తాపీగా కూర్చుని కబుర్లు మొదలు పెట్టాడు. కబుర్లు చెప్తూ, హటాత్తుగా "నాకు తలనొప్పిగా ఉంది. కాస్త శ్రమ అనుకోకుండా టీ పెట్టిస్తారా" అడిగేడు. అతను రాగానే అడగనందుకు నొచ్చుకుంటూ టీ పెట్టడానికి వెళ్ళింది లోపలికి. కాస్సేపటికే కిచెన్ లోంచి కెవ్వుమనే అరుపు వినిపించి అతను కంగారుగా పరుగెత్తాడు లోపలికి.

అనూరాధ కాలుపట్టుకుని కింద పతికిలబడి ఉంది. టీ డికాక్షను కింద ఒలికి ఉంది.

"ఏమయ్యిందండీ టీ ఒలికిపోయిందా?" అతను కూర్చున్న ఆమె కాలిమీద చేయివేసి ఆత్రుతగా అడిగాడు. డికాక్షను దింపి వడగట్టబోతూంటే జారి కాలిమీద పడిపోయిందిట. గుడ్ల నీరు క్రుక్కుతూ జరిగిన సంగతి చెప్పింది అనూరాధ.

అనవసరంగా మిమ్మల్ని చాల బాధపెట్టాను అని పదే పదే నొచ్చుకుంటూ ఆమె చెయ్యి పట్టుకుని లేవదీసి, మెల్లిగా నడిపిస్తూ ముందు గదిలోకి తీసుకు వచ్చాడు. ఆమె వద్దు అని వారిస్తున్నా విన కుండా అలమరలో వెతికి బర్నాల్ తీసి కాలిన కాలంతా పూశాడు. కిచెన్‌లోకి వెళ్ళి అన్నీ వెతికి

తనే టీ కాచి రెండో కప్పులో పోసి ఆమె దగ్గరకు దగ్గరకు తెచ్చాడు. తను చేసివ్వడం పోయి అతనే చేసి, తనకి తెచ్చివ్వడంతో అది తీసుకోవడానికి చాలా ముఖ మాట పడింది. "ఫరవాలేదు తీసుకోండి" అని బ్రతి మాలినా ఒకంతట తీసుకోలేక పోయింది.

"ఈ సారి మీరే 'టీ' చేసి ఇద్దురుగాని" అని అతను ఎంతోసేపు బ్రతిమాలగా అప్పుడు బిడియ పడుతూనే 'టీ' కప్పు తీసుకుని త్రాగేసింది అనూరాధ. అతను వెంటనే వెళ్ళకుండా చాలాసేపు కూర్చుని వాళ్ళ ఆఫీసులో జరిగే చిన్న చిన్న సంఘటనలను రమ్యంగా వర్ణించి చెప్పి ఆమెను నవ్వించాడు.

అన్నయ్యా వాళ్ళు రాకుండా అతను వెళ్ళిపోతే బాగుండును అని లోలోపల ఆలోచిస్తూ, పరధ్యానంగా అతని మాటలు వింటున్నది.

హటాత్తుగా అతను అడిగేడు. "మీరు నా మాటలు వినడం లేదు కదూ!"

"ఉహూ! అన్నీ వింటున్నాను" తడబడిం దామె.

"అయితే ఇప్పుడు నేను ఏం చెప్పానో చెప్పండి" అతని కళ్ళు కొంటెగా నవ్వుతున్నవి.

అతను ఏం చెప్పాడో ఎంత ఆలోచించినా అనూకి స్ఫురించలేదు. అసలు తను వింటే గదా చెప్పగలగ డానికి? ఆ మాట అనడానికి మనసు ఒప్పలేదు. బిడియంగా తల వంచుకుంది.

ఆమె అలా సిగ్గుపడటం అతనికి ఎంతో ఆహ్లాదంగా ఉంది: అతని మనసులో ఎన్నో ఊహా తరంగాలు ఉవ్వెత్తున లేస్తూ, అతన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నవి.

"తను పెళ్ళంటూ చేసుకుంటే ఈమెనే చేసు కోవాలి" అనుకున్నాడు ఆమెవైపే తమకంగా చూస్తూ. 'ఒక వేళ ఆమె నన్ను పెళ్ళి చేసుకోవడానికి అంగీక రించకపోతే' కొంటె మనసు పెంకిగా అడిగింది.

"ఎందుకు అంగీకరించదు? తనకు ఏంతక్కువ? ఆడపిల్ల కోరుకునే హంగులన్నీ ఉన్నవి. అందం, చదువు, హోదా గల ఉద్యోగం మొదలైనవి అన్నీ" హుందాగా నవ్వుకున్నాడు "నేనంటే మీకు ఇష్టం లేదా: నన్ను పెళ్ళిచేసుకోవడం మీకు ఇష్టమేనా?" అని అడగా లనుకున్నాడు. కాని ఆమె మనసు తెలుసు కోకుండా తొందరపడటం మంచిది కాదు' అని వివేకం హెచ్చరించడంతో ఆవేశాన్ని అణచుకున్నాడు. అతి కష్టంగా అతను సడన్‌గా మాట లాపేసి తనని అలా నఖశిఖ పర్యంతం చూడటం ఇబ్బందిగా ఉంది తనకు. ఏ వంకతో లేచి పోవాలా అని చూస్తున్నది.

అతనికేం బుద్ధి పుట్టిందోగాని "మీ కెందుకని ఉద్యోగం చేయా లనుకుంటున్నారు?" అన్నాడు. "కేవలం సరదా కోసమా లేక మీ వ్యక్తి మీద బ్రతకాలనా?"

"ఏం? అలా అడుగుతున్నారు?" సమాధానం చెప్పకుండా ఎదురు ప్రశ్న వేసింది అనూరాధ.

"మీరికే తెలుసుకోవాలని, నాకు తెలిసినామె ఒకరు ఉన్నారు, చదువు పూర్తయితేనే గాని పెళ్ళి చేసుకోను అనేది. చదువు పూర్తయింది. కొన్నాళ్ళు ఉద్యోగం చేయాలని సరదాగా ఉంది" అంటూ పెళ్ళిని వాయిదా వేసింది, ఆ సరదా కూడా తీరప్ప కుంది. ఉద్యోగంచేస్తూ, స్వేచ్ఛగా సర్వ స్వతంత్రంగా బ్రతకడానికి అలవాటు పడిపోయినామె, ఆ స్వేచ్ఛను వదులుకోవడానికి ఇష్టపడలేకపోయింది. తల్లి తండ్రి ఆమెకు పెళ్ళిచేయాలని పరుళ్ళను చూసేవారు. కాని ప్రతి వాళ్ళకు ఏదో ఒక వంక పెడుతూ, పెళ్ళికి ఒప్పుకునేది కాదు. కొన్నాళ్ళకి తల్లి తండ్రి కూడా ఒకరి తర్వాత ఒకరు కాలం చేశారు. ఆమెని పెళ్ళి చేసుకోమని ఒత్తిడి చేసేవారు లేరు. పూనుకుని పెళ్ళిచేసే వారూ లేరు. అలాగే ఒంటరిగా మిగిలి పోయింది. పెళ్ళి చేసుకోవాలని, తనకి ఒక ఇల్లు ఏర్పరచుకోవాలని, భర్తని, పిల్లల్ని సంపాదించు కోవాలని తహతహలాడేది కాని ఆమెను పెళ్ళి చేసు కోవడానికి ఎవరూ ముందుకు రాలేదు. రోజులు గడు స్తున్నాయి. సంవత్సరాలు మారుతున్నాయి. కాని ఆమె వృద్ధ కన్యగా అలాగే ఉండిపోయింది. ఇప్పుడు అంటూ ఉంటుంది: "ఏ వయసులో చేసేపని ఆ వయసులో చేస్తేనే అందం, ఆనందమూను" అని బాధపడుతూ ఉంటుంది. కాని ఏం లాభం? గతించిన తలిదండ్రులు లేచిరారు కదా, గడిచిపోయిన కాలం తిరిగి రాదుకదా ఎవరికైనా."

"నా జీవితం కూడా అలా నిరర్ధకమైపోతుందని హెచ్చరిస్తున్నారా?"

మాట్లాడలేదు. అతను కేవలం నవ్వి వూరు కున్నాడు. ఆనవ్వులో అనేక అర్థాలు తొంగిచూశాయి.

అనూరాధ మాట్లాడలేదు. తనూ మౌనంగా ఉండిపోయింది. ఇద్దరి మధ్యా క్షణాలు నిశ్శబ్దంగా దొర్లిపోతున్నాయి. అతను మాట్లాడితే తను మాట కలపాలని ఆమె, ఆమె మాట్లాడితే తను మాట్లాడా


## మెడికల్ & ఇంజనీరింగ్ ఎంట్రన్సు కోచింగ్

* క్లాసులు 25-5-80 నుండి
* బాలురకు, బాలికలకు వేర్వేరు హాస్టల్సు
* పొన్నూరు, బాపట్ల, విజయవాడలో

పూర్ణా కోచింగ్ సెంటర్లు కలవు.

ప్రిన్సిపాల్

గింజుపల్లి పూర్ణచంద్రరావు M.A., M.Ed., LL.B., D.J.

పూర్ణా కాలేజి, గుంటూరు-2. ఫోన్ నెం 21228, 24677.



## రు. 50/- లు ఆదా చేయండి

మహారాజా 4 బాండ్ల ట్రాన్సిస్టరును తెప్పించుకొనండి.

వెల 85/- (ఇండియాలో ఎక్కడైనా)



2 సంవత్సరముల గ్యారంటీ

ఉచిత లైసెన్సు

తగ్గింపు వెల రు. 135/-

దయచేసి మీ ఆర్డరును ఇంగ్లీషు లేక హిందీలో రిజిస్టర్డు పోస్టుద్వారా మాత్రమే పంపండి.

**MAHARAJA ELECTRONICS (A.B)**
**17, M. R. Park, New Delhi-110018**

అని అతను ఎదురు చూడసాగారు. కాని ఏ విషయం గురించి టాపిక్ ఎత్తాలో తోచలేదు ఇద్దరికీ. ఆలా మీన మేషా లెక్కిస్తూ కూర్చోవడం అతనికి ఇష్టం లేదు "వచ్చి చాలా సేపయ్యింది, ఇక వెళ్తాను. నేను వచ్చి వెళ్ళినట్లు మీ బ్రదర్‌కి చెప్పండి" అంటూ ఆమె సమాధానంకోసం చూడకుండా వెళ్ళిపోయాడు.

"నేను ఉద్యోగం చేయడం ఇష్టంలేక ఆలా హెచ్చరించాడా అతను" అని అనుకున్న అనూరాధ మనసులోనే నవ్వుకుంది. 'అలా ఇన్‌డైరెక్టుగా చెప్పక పోతే "మీరెందుకు ఉద్యోగం చేయాలి? పెళ్ళి చేసుకుని హాయిగా, ఇంటి పట్టున ఉండక' అని అనకూడదూ" అనుకుంది.

"ఆలా అనడానికి నా మీద అతనికేం అధికారం ఉంది?" మనసు లోతుల్లోంచి ఎవరో ప్రశ్నించారలా.

అవును, లేదు. అతనెవరో నేనెవరో? అయినా నా పిచ్చిగాని, తనకు తెలిసిన ఎవరి గురించో చెప్పాడు గాని, నన్ను అలా అన్నమని అనలేదుగా. బహుశా అతను నన్ను చూసిన విషయమే మరిచిపోయి ఉంటాడు.,లేకపోతే మీరు 'ఫలానా' కదూ? అని ఎందుకడగడూ. తనంటే ఆడపిల్ల — మనసు పారేసుకుంది కాబట్టి అతన్ని గుర్తు చేసుకుంటూ ఉంటున్నది. అతనలాంటి ఆడపిల్లల్ని ఎంతమందిని చూశాడో అతను ...?" నిట్టూరుస్తూ లేచింది అనూరాధ.

ఆ రాత్రి భాస్కర్ "నాకోసం ఎవరన్నా వచ్చారా? అమ్మా?" అని అడిగినప్పుడు — "ఎవరూ రాలేదు అన్నయ్యా" అన్నదే కాని జగదీష్ వచ్చి వెళ్ళిన సంగతి మాత్రం చెప్పలేదు. ఎందుకో అతనొచ్చిన సంగతి చెప్పాలనిపించలేదు.

నాలుగు రోజులు గడిచిపోయాయి. ఈ నాలుగు రోజుల్లోనూ జగదీష్ ఒక్కసారి కూడ రాలేదు కాని భాస్కర్‌కి కనిపించి "మా ఆఫీసులో క్లర్క్ పోస్టు ఖాళీ అయ్యింది, మీ చెల్లెల చేత అప్లై చేయించు నేను రికమెండ్ చేస్తాను" అన్నాడట. ఆ మాట భార్యతో చెప్తుంటే వింది అనూరాధ. అతను పనిచేసే ఆఫీసులోనా — అమ్మో! అని గుండెమీద చెయ్యి వేసుకుంది ఒక్కసారిగా అతన్ని చూస్తూ తను అక్కడ కుదురుగా పని చేయగలదా? ఆహా అన్నగారు అడిగితే ఆ సంగతే చెప్పాలనుకుంది కాని అతను తనని ఏమీ అడగలేదు. మరో రెండు రోజులతర్వాత జగదీష్ పిల్లని చూసుకోవడానికి వెళ్ళాడట అనే కబురు కూడా తీసుకొచ్చాడు భాస్కర్

"ఆహా ... అలాగా" అన్నదే గాని మనోరమ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేయలేదు.

"అతనికి పిల్ల నచ్చిందటనా? ఏ వూరు? ఏం చదువుకుంది? బహుశా కట్నకానుకల బాగానే ముట్టాయి కాబోలు అనే ప్రశ్నలు అనూరాధలో తలెత్తాయి కాని నోరు తెరిచి ఎవర్నీ అడగలేదు. అది తనకు సంబంధించిన విషయం కాదు లేకపోతే నిర్లిప్తంగా ఉండిపోవాలన్నా అవి మనసులో సన్నటి బాధ. పైకి వ్యక్తం చేయలేని ఏదో దిగులు, అశాంతి చోటు చేసుకున్నాయి.

భోజనాల దగ్గర అడిగింది మనోరమ — "అతనికి పిల్ల నచ్చిందా? సంబంధం ఖాయం చేసుకున్నారా?"

# తత్త్వం

నన్ను నేను ప్రేమించినప్పుడు
జీవించాలని ఆశించినప్పుడు
ద్వేషించాను జగతిని
దేవుడిని
ఇప్పుడు
ఆరాధిస్తున్నాను అందాన్ని
ప్రేమిస్తున్నాను ప్రకృతిని
పూజిస్తున్నాను పరమేశ్వరుడిని
ద్వేషిస్తున్నాను జీవితాన్ని
ఇది నాస్తిక తత్త్వమా
లేక నాలోని భష్టత్వమా"

– శంతన్

"ఉహూ, లేదట. ఆ అమ్మాయి ఉద్యోగం చేస్తున్నదట. ఉద్యోగం చేసే వాళ్ళని పెళ్ళి చేసుకోవడం తనకిష్టం లేదని చెప్పాడు. అలసి సొలసి, తను ఆఫీసునుంచి వచ్చేసరికి నవ్వుతూ ఎదురు వచ్చి తీయటి మాటలతో తన అలసట పోగొట్టే భార్య, తన పిల్లల్ని ప్రేమగా, వాత్సల్యంగా లాలించే తల్లి కావాలట తనకు. అంతే గాని, ఉద్యోగం చేస్తూ, నేనూ సంపాదిస్తున్నాను నీ లెక్కేమిటి? అని ఎదురు జవాబిచ్చే భార్య, 'నేను చదువుకున్నాను. ఇంట్లో వండి వార్చి చాకిరీ చేయడానికి పని మనిషికాను అని ముక్కు తూ మూలుగుతూ తిరిగే భార్య తన కవసరం లేదట అన్నాడు" భాస్కర్. అతని ప్రక్కనే కూర్చుని భోంచేస్తున్న అనూరాధ వెటకారంగా నవ్వుతూ.

"అయితే పల్లెటూరి అమ్మాయిని పెళ్ళి చేసుకోమను అన్నయ్యా మీ ఫ్రెండుని. అటు వంటివారైతే ఇంట్లో నమ్మకమైన పనిమనిషిలా, భార్యగా బాగా పనిచేసారు" అంది.

"ఈ రోజుల్లో పల్లెటూరి అమ్మాయిలూ అంత తీసిపోవడం లేదు అనూ! చదువుకోక పోయినా, ఫాషనుగా ఉండటంలో బస్తీ అమ్మాయిలను మించిపోతున్నారు. పొట్ట పొడిచితే అక్షరం ముక్క ఉండదు కాని, వాళ్ళ టెక్కు చూస్తుంటే బియ్యేలు, ఎమ్మేలు ఎందుకూ పనికిరారేమో అనిపించేలా ఉంటున్నారు. తలదువ్వడంలో, చీర కట్టడంలో ఒక్కటేమిటి వాళ్ళముందు చదువు కున్న అమ్మాయిలు ఎందుకూ పనికిరారంటే నమ్ము. అన్నీ ఉన్న విస్తరి అణిగే ఉంటుందట ఏమీలేని విస్తరే ఎగిరెగిరి పడుతుందట అలా ఉంటున్నది చదువూ, సంస్కారంలేని అమ్మాయిల వేషభాషలు చూస్తుంటే" అంది మనోరమ నవ్వుతూ. ఆమాటా నిజమే అనిపించింది అనూ రాధకు. ఈరోజుల్లో ప్రతి అమ్మాయి సినీ తారలను ఇమిటేట్ చేయడం, ఫలాన సినిమాలో హీరోయిన్ ఏ రకంగా డ్రస్ చేసుకుందో ఆరకంగా తనూ అలంకరించుకోవడానికి ప్రయత్నించడం తప్ప అటువంటి వస్త్రధారణ,అలంకరణ, వాళ్ళకి చెల్లింది గాని సంసార స్త్రీలకు కాదు" అని మనసుంచి ఆలోచించడం లేదు. ఎదిరింటి అమ్మాయి చేసుకున్న అలంకరణకంటే తను ఇంకొక మెట్టుపైన ఉండాలని తాపత్రయపడటం, గుడ్డిగా అనుకరించడం తప్పించి ఆ ఉండటం సంప్రదాయకం కాదు అని ఆలోచించేంత వివేకం లేదు నేటి అమ్మాయిలో అనుకుంది.

ఆరోజు అందరూ సినిమాకు బైలుదేరారు. అనూరాధ రానన్నాక ఇంట్లో ఒక్కర్తివీ దిక్కు దిక్కుమంటూ ఏం కూర్చుంటావు, నువ్వూ బైలుదేరు' అని పట్టుబట్టింది మనోరమ.

ఇష్టం లేకపోయినా బైలుదేరింది అనూరాధ. వాళ్ళు వెళ్ళేది మేటనీకి.

వాళ్ళు ఇంటికి తాళంవేసి రోడ్డుమీద కొచ్చే సరికి జగదీష్ వచ్చాడు. "ఎక్కడికో బైలు దేరిపట్టున్నారు" అంటూ.

"నువ్వూ రా" అన్నాడు భాస్కర్.

"నేను రావడం మీ సిస్టర్‌కి ఇబ్బందిగా ఉంటుందేమో" అనూరాధ వైపు చూస్తూ అన్నాడతను.

పొంగి వస్తున్న కోపాన్ని అణుచుకుంటూ, "మీ దారిన మీరు కూర్చుంటారు నాకేమీ ఇబ్బంది ఉండదు" అంది అనూరాధ.

ముందు భాస్కర్, తర్వాత మనోరమ వాళ్ళ ప్రక్కన పిల్లలిద్దరూ కూర్చున్నాక అనూరాధ కూర్చుంది. ఆమె ప్రక్కనున్న కుర్చీలో జగదీష్ కూర్చున్నాడు. అతను తన ప్రక్కన కూర్చోవడం అనూరాధకు ఇష్టంలేదు. కాని ఆమాట పైకి అనడం సభ్యత కాదని నోరుమూసుకుంది.

ఆట బిగినయ్యింది. కాని ఆమె దృష్టి ఆటమీద లేదు. జగదీష్ ప్రవర్తన గమనించడంలో లీనమయ్యింది. అతనుమాత్రం బుద్ధిగా సినిమా చూడటంలో లీనమయ్యాడు. అనుకోకుండా ఒకసారి అతని చేయి తన చేయిమీద పడటం అతను బంగారు ధ్వనించే గొంతుతో సారీ చెప్పుకోవడం చేయి తీసుకోవడం జరిగింది కాని, అనూరాధ మాత్రం చాల ఆశాభంగం పొందింది. అతను ఆ చేతిని అలాగే ఉంచుతాడని, తన చేతిని అదిమి తన ఇష్టాన్ని వ్యక్తం చేస్తాడని ఆశించింది కాని జరిగింది మాత్రం వేరేగా.

ఇంట్రవల్‌లో చంటిపిల్ల వాంతులు చేసుకోవడంతో మనోరమ, భాస్కర్ హాల్లోంచి బైటకు వెళ్ళిపోవాల్సి వచ్చింది, వాళ్ళ వెనకాల అనూరాధ కూడా బైలుదేరుతుంటే 'మీరిద్దరూ పూర్తిగా చూసిరండి. నేను వాళ్ళని ఇంటిదగ్గర

దిగబెట్టి వస్తాను” అని వారించాడు భాస్కర్.

వదిన ఏమనుకుంటుందో అని మనసులో సందేహం. “మీరెందుకు రావడం, మీ సిస్టర్‌ని జాగ్రత్తగా మీ ఇల్లు చేరుస్తాను సరేనా” అని జగదీష్ అనడంవల్ల ఇక మారు మాట్లాడకుండా వూరుకుంది రాధ.

తను వద్దంటున్నా వినకుండా కూల్‌డ్రింక్ ఇప్పించాడు. పాప్‌కారన్ పాకెట్ కొనిచ్చాడు. ఆట పూర్తయి బైటకొస్తుంటే “ఇప్పుడే ఇంటికి వెళ్లిపోతారా, లేక ఎక్కడన్నా కాస్సేపు కూర్చుందామా” అన్నాడు జగదీష్.

“మీ ఇష్టం” బహుశా అతను తనతో ఏమైనా చెప్పాలని అనుకుంటున్నాడేమో' అనుకుందామె.

ఇద్దరూ పార్కులో కెళ్ళి కూర్చున్నారు. ఇంకా జనం రావడం లేదు సరిగ్గా. పిల్లలుమాత్రం అటూ ఇటూ పరుగెట్టూ అల్లరి చేస్తున్నారు.

“మీరు వెళ్ళిపోతానంటున్నారట కదూ—వచ్చిన పని అయ్యిందా?” హటాత్తుగా అడిగాడు జగదీష్.

వచ్చి చాలారోజులయ్యిందని, ఒకసారి వెళ్ళి అమ్మని చూసి వస్తానని భాస్కర్‌తో చెప్పింది తను. ఆ మాట ఇతనితో చెప్పాడు కాబోలు 'వెళ్ళాలని అనుకుంటున్నాను' అంది చిన్నగా.

“మిమ్మల్ని ఒకటి అడగాలనుకుంటున్నాను. మీకు మనస్ఫూర్తిగా ఇష్టం ఉంటేనే సమాధానం చెప్పండి, ఇష్టంలేకపోతే ఇష్టంలేదని చెప్పండి నేను బాధపడను” అతను ఆగి బరువుగా వూపిరి తీసుకున్నాడు.

తనని ఏమని అడుగుతాడు? అలా అనుకోగానే అనూరాధకు గుండె జల్లుమందొక్కసారిగా. బహుశా “మీరంటే నాకు ఇష్టం. నా గురించి మీ అభిప్రాయం ఏమిటి” అని అడుగుతాడేమో? ఆమె అంచనా తప్పుకాలేదు. జగదీష్ అలాగే అడిగాడు. 'మీరు నాకు నచ్చారు. నా గురించి కూడా మీ అభిప్రాయం చెప్తే, మీ బ్రదర్‌కి మన గురించి చెప్తాను అసలు నా గురించి మీరు ఏమనుకుంటున్నారో చెప్పండి' అన్నాడు.

“మా గురించా?” అనూరాధ తడబడింది చెప్పడానికి. అతను ఎంతో ఆశక్తిగా తనవైపే చూస్తున్నాడు. తన గురించి ఏం చెప్తుందా అనే ఉత్కంఠతో.

మీరు మంచివారు, చదువుకి తగిన ఉద్యోగం చేసుకుంటూ చీకూ చింతా లేకుండా బ్రతుకుతున్నారు. మిమ్మల్ని చేసుకున్న అమ్మాయి చాల సుఖపడుతుంది జీవితంలో అని ఎంతో సిగ్గు పడుతూ ఆమె చెప్తుందని తలపోసిన జగదీష్, ఎంతో ఆశగా, కోరిగ్గా ఆమెవైపు చూడసాగాడు. కాని అతని వూహాసౌధాన్ని కూకటి వేళ్ళతో నేల మట్టం చేసేలాంటి జవాబు వచ్చింది ఆమెవైపు నుంచి “క్షమించండి అసలు మీ గురించి ఏమైనా అనుకుంటే కదా చెప్పడానికి.”

ఆమె దగ్గరనుంచి అటువంటి సమాధానం వస్తుందని అనుకోని జగదీష్ ఆకాశంమీంచి క్రిందకు పడినంత బాధగా చూశాడు ఆమెవైపు. కాని అతనివైపు చూస్తేకదా అనూరాధ. అతని ముఖంలో తారట్లాడే వేదనను అర్థం చేసుకోవడానికి?

“ఇదివరకే మీ మనసు మరొకరికి అంకితమైపోయింది కాబోలు ఎవరో ఆ ధన్యాత్ముడు?” జగదీష్ గొంతు ఈర్ష్యతోనూ, కోపంతోనూ వణికింది సన్నగా.

“అవును, మీ వూహ కరెక్టను. అతన్ని నేను చాల గాఢంగా ప్రేమించాను ప్రేమిస్తూనే ఉంటాను. కాని నేను తనని ప్రేమిస్తున్నట్లు అతనికి తెలుసో తెలియదోను.”

అయితే మీ ప్రేమ వన్‌సైడేనన్నమాట. కాని నేను పొరపాటుగా వూహించుకున్నాను క్షమించండి,

# వైద్య విజ్ఞానం

## పొట్ట ఉబ్బరం

డా॥ర్ గుంటుపల్లి రాధాకృష్ణమూర్తి

చిట్టికి పొట్ట ఉబ్బరం రెండు రోజాలనుంచీ ఉంది. కుటికి కొన్నాళ్ళనుంచీ పొట్ట ఉబ్బుగా ఉందిట. పుట్టమ్మకు పుట్టినప్పటినుంచీ పొట్ట ఉబ్బుగానే ఉందని వాళ్ళమ్మ చెప్పింది.

ఒకటి రెండు రోజాల పొట్ట ఉబ్బరం తరచూ అజీర్తివల్లా, విరేచనం కాకపోవటంవల్లా వస్తుంది. పసిపిల్లలకు రోజుకు రెండు మూడుసార్లు బేది కావటం సహజం. అపానవాయువు కూడా అడపా దడపా వస్తూనే ఉంటుంది. అలాకాకుండా ఈ రెండూ ఒకటి రెండురోజాలుబంధిస్తే పొట్టఉబ్బరం వచ్చేస్తుంది. పిల్లలు తేటగా ఉండరు. ఏడుస్తూ ఉంటారు. ఇది చిట్కాలతోనే తగ్గిపోయింది. అమ్మమ్మ పొట్టమీద వెచ్చ వెచ్చగా తమలపాకులు వేస్తుంది. చదువుకున్న తల్లి ఒక గ్లిజరిన్ సపోసిటరీనో, ఒక కూనుగా చుట్టిన సబ్బు ముక్కనో ఆసనంలోకి పెడుతుంది. ఒకసారి బేది అయి, కొంత గాసు వచ్చేసేసరికి పాపాయి నవ్వి, ఆటలు మొదలెడుతుంది. దీనితో కూడా విరేచనం కాకపోతే, డాక్టరు గ్లిజరిన్ ఎనీమా ఇస్తారు. దీనితో సుఖ విరేచనం అవుతుంది. పొట్ట ఉబ్బరం తగ్గిపోతుంది.

పిల్లలు పెరిగే కొద్దీ పొరాడుతూ, దోగాడుతూ కనిపించిన ప్రతి వస్తువూ నోట్లో పెట్టుకుంటూ ఉంటారు. మట్టి కూడా నోట్లో పెట్టుకుంటారు. ఈ మట్టిలో అనేక మలినాలూ, క్రిములూ, ఏలిక పాముల అండాలూ ఉండవచ్చు. ఈ అండాలు జీర్ణకోశంలో ఏలికపాములుగా తయారై వృద్ధిచెంది పిల్లలు తీసుకునే ఆహారం వంటబట్టకుండా చేస్తాయి. పిల్లలు చిక్కిపోవటం ఈ పరాన్నభుక్కులు (పారసైట్స్) ఏపుగా పెరగటం జరుగుతుంది. పిల్లలకు ఆహారం చాలక గిటకబారిపోతారు. రక్తంకూడా క్షీణిస్తుంది. పిల్లల పెరుగుదలకు కూడా కొంతవరకూ అంతరాయం కలుగుతుంది. పొట్ట ఉబ్బరం ఏర్పడుతుంది. వైద్యసలహా పొంది, మలపరీక్ష చేయించి పిల్లలకు తగిన మందులిచ్చి, ఏలిక పాములూ, వాటి అండాలూ పూర్తిగా విసర్జింపబడేలా చేస్తేనేగాని పిల్లలు ఆరోగ్యంగా ఉండరు.

ఆహార లోపాలవల్ల కూడా కొందరు పిల్లలకు పొట్ట ఉబ్బరం రావచ్చు. ప్రోటీన్లు, విటమిన్లు లోపించటం తరచూ జరుగుతుంటుంది. అరుదుగా పిండి పదార్థాలు కూడా లోపించవచ్చు. చిక్కి శల్యమైన పిల్లలకు పొట్టమాత్రం బానలా కొట్టవచ్చినట్లు కనబడుతుంది. ఆహార లోపాలను పూరించి, అన్ని పోషక పదార్థాలూ కల సమీకృతాహారం ఇస్తే పిల్లలు క్రమేణ కోలుకుంటారు.

నెలల పర్యంతం పొట్ట ఉబ్బరం ఉండే పిల్లలకు సామాన్యంగా లివరు సరిగా పనిచేస్తూ ఉండదు. లివరు సక్రమంగా పనిచేయకపోతే ఆకలి మందగించటం, మలబద్ధకమో అతిసారమో సంభవించటం, పొట్ట ఉబ్బరించటం జరుగుతాయి. కొందరికి పచ్చకామెర్లు రావచ్చు. పిల్లల లివరు జబ్బులలో ముఖ్యమైనదీ ఇన్‌ఫెన్‌టైల్ బిలియరీ సిర్రోసిస్. లివరు జబ్బులలో కాలేయ రక్షక పదార్థాలను — కోలీన్, మెథియోనీన్, ఇనాసిటాల్ అనే అమైనో ఆసిడ్లను ఇవ్వాలి. ఆహారంలో చక్కెరా, పిండి పదార్థాలూ చాలినన్ని ఉండాలి. విటమినులూ, సేంద్రియ లవణాలు కూడా విరివిగా ఉండాలి. లివరు జబ్బులలో శ్రద్ధ చేయటం మంచిది కాదు.

పొట్ట ఉబ్బరానికి స్ప్లీను, రక్తం వగైరా మండలాలకు సంబంధించిన వ్యాధులు కూడా కారణం కావచ్చు. కారణం ఏదైనప్పటికీ కాదా ఉబ్బుగా ఉందా? అనే అనుమానం పొడసూపగానే పిల్లల డాక్టరుకో కనీసం తమ కుటుంబ వైద్యుడికో వెంటనే చూపించి, జాగ్రత్త తీసుకోవాలి.

నేడు చిట్టీ కుట్టీ పుట్టీ ఆరోగ్యంగా ఉంటేనే రేపు మన జాతి ఆరోగ్యంగా ఆనందంగా పురోగమించగలిగేది! *

కాని నావల్ల మీకు ఏపాటి ఉపకారం కావాలన్నా ఆనందపూర్వకంగా లభిస్తుంది."

"మీరు, మీ రెప్పుడైనా ఎవరినన్నా ప్రేమించారా? అసలు పెళ్ళి చూపులంటూ జరిగేయా మీ జీవితంలో?"

"ఉహూ జరగలేదు" టక్కున సమాధానం చెప్పాడు అతను.

"నిజంగా..." నమ్మలేనట్లుగా చూసింది అనూరాధ.

"అతను కాస్సేపు ఆలోచిస్తుండిపోయాడు 'ఎప్పుడో నేను డిగ్రీలో ఉండగా పెళ్ళిచూపులంటూ ఒకరిద్దరు అమ్మాయిలను చూసిన గుర్తు, కాని ఆ పెళ్ళి చూపులకు నేను మనస్పూర్తిగా ఇష్టపడి వెళ్ళని కారణంగా వాళ్ళని సరిగ్గా చూడలేదు, వాళ్ళ తాలూకు మనుష్యులు మాత్రం ఇంటిచుట్టూ తెగతిరిగారు. కాని ఇప్పుడప్పుడే పెళ్ళి చేసుకోను, మీరు ఎవర్నీ చూడవద్దు అని నిష్కర్షణగా చెప్పేశాను మావాళ్ళతో మా అబ్బాయికి ఇష్టంలేదట అని కబురు చేశారు. వాళ్ళకు. ఆ తర్వాత వాళ్ళ వత్తిడి తగ్గింది. ఇవ్వాళ్టికి నా మనసుమారి పెళ్ళి చేసుకోవాలనే కోరిక కలిగింది కాని ఏంలాభం ఆదిలో ఆశాభంగం లభించింది." అతను దిగులుగా నవ్వాడు. దేనికైనా ప్రాప్తం ఉండాలికదూ అన్నాడు బరువైన స్వరంతో.

"అలాగా"

"నా విషయం ఇక వదిలేద్దాం. మీ లవ్ అఫైర్ గురించి చెప్పండి. అతను మీ క్లాసుమేటా, దగ్గర బంధువేనా, లేక ఫ్రెండు బంధువులా?"

"క్లాసుమేటూ కాదు, బంధువూ కాదు. ఫ్రెండుకి కావాల్సినవాడూ కాదు. అప్పుడు నాకు పదహారేళ్ళు ఉంటాయేమో. నా వూహలన్నీ నా కాబోయే భర్త చుట్టూ తిరుగుతుండేవి. ఎప్పుడో రాబోయే అతని గురించి వూహాలోకంలో కలలుకంటూ మురిసిపోయేదాన్ని, నా జీవన సహచరుడు అందంగా ఉండాలని, బాగా చదువుకున్నవాడై ఉండాలని అటువంటి వూహామూర్తిని మనోనేత్రంముందు నింపుకున్నాను. అటువంటి సమయంలో నన్ను చూట్టానికి వచ్చారెవరో. 'అప్పుడే పెళ్ళి చేసుకోను అంటూనే పెళ్ళి చూపులకు సిద్దమయ్యాను. అతని ఎదురుగా నన్ను కూర్చోపెట్టినా సిగ్గువల్ల అతని వైపు సరిగ్గా చూడలేదు. కాని అతను వెళ్ళిపోయే ముందు దొంగచాటుగా కిటికీలోంచి చూశాను. నాలో పరిపూర్ణ స్త్రీత్వాన్ని మేలు కొలిపింది అతనేను. చేసుకుంటే అతన్నే చేసుకోవాలని ఆక్షణంలోనే నిర్ణయించుకున్నాను. రాత్రి పగలూ ఏపనీ చేయబుద్ధివేసేది కాదు అతన్ని తలుచుకుంటూ ఎంతో ఆతృతగా ఎదురు చూడసాగాను. నాలుగు రోజులు నాలుగు యుగాల్లా గడిచిపోయాయి. అయిదో రోజు వాళ్ళదగ్గరనుంచి కబురు వచ్చింది. "మా అబ్బాయికి మీ అమ్మాయి నచ్చలేదట. క్షమించండి, దయచేసి మరో సంబంధం చూసుకోండి అని. ఆ కబురు విని చాల కృంగిపోయాను. కొన్ని రాత్రిళ్ళు పగళ్ళూ శాలో నేనే దుఃఖించాను. కడుపు నిండా తిండి, కంటినిండా నిద్ర దూరమై పోయాయి. అన్ని సబ్జెక్టుల్లోనూ మంచి మార్కులు తెచ్చుకునే నేను బొటా బొటీ మార్కులతో అతికష్టంగా పాసైనాను. ఇలా ఎందుకు జరిగింది? నాలో ఎందుకీ బలహీనత? ఒక మగవాడు వద్దనేసరికి ఇక నా జీవితం వ్యర్థమని ఎందుకు అనుకోవాలి? ఇదేనా నా ధ్యేయం? ఇలా ఆలోచించుకుని, నన్ను నేను వోదార్చుకున్నాను. సంస్కరించుకున్నాను. నాకు కావాల్సింది పెళ్ళి, ప్రేమ, సంసారం కాదు. బాగా చదువుకోవాలి, మగవాడిలా ఉద్యోగం చేస్తూ ధైర్యంగా, స్వేచ్ఛగా బ్రతకాలి అని నిర్ణయించుకున్నాను.

పట్టుదల ఉంటే మనిషికి సాధ్యంకానిది లేదేమో. దీక్షగా చదువులో నిమగ్నమయ్యాను. డిగ్రీ తెచ్చుకున్నాను. ఒకరోజు హటాత్తుగా అతను కనిపించాడు. మొదట అతన్ని ఫలాన అని గుర్తుపట్టకపోయినా తర్వాత అతనే ఇతనని గుర్తించాను. కాని అతను..." షడన్‌గా చెప్పడం ఆపి దూరంగా పిల్లల్ని గమనిస్తూ ఉండిపోయింది అనూరాధ.

"వూ చెప్పండి ఆగిపోయారేం? అతను మిమ్మల్ని గుర్తుపట్టి నవ్వుతూ పలకరించాడు కాబోలు అవునా, బహుశా అతనివెంట భార్యా పిల్లలు కూడా ఉన్నారు అనుకుంటూ?" నా అభిప్రాయం రైటేనా అన్నట్లు ఆమెవైపు చూశాడు జగదీష్.

"ఉహూ, అతనివెంట ఎవరూ లేరు, కాని అతను నన్ను గుర్తుపట్టలేదు. ఇదీ మంచిదే అనుకున్నాను, నేను వూహించినట్లుగా అతనికి పెళ్ళికూడా కాలేదు."

"అదృష్టవంతులు మీరు, ఈసారి మీరు నిరభ్యంతరంగా పెళ్ళి చేసుకోవచ్చు అతన్ని."

"మీరు పొరబడుతున్నారు. ఒకసారి తిరస్కరించిన వ్యక్తిని పెళ్ళి చేసుకోమని సలహా ఇస్తున్నారా మీరు? నా స్థానంలో మీరు ఉంటే ఏం చేస్తారు చెప్పండి?" నవ్వుతూ అతన్ని అడిగిందామె.

"ఆమె ఇష్టపడి కోరితే వద్దనే మూర్ఖులుంటారా ఎవరైనా? మొదట తిరస్కరించడానికి కారణం ఎటువంటిదైనా కావచ్చు. నా ఫ్రెండు ఒకరు ఇలాగే ఒకమ్మాయిని చూట్టానికి వెళ్ళి 'నాకు నచ్చలేదు అని కబురు చేశాడు. కాని ఒక ఏడాది తరువాత ఆ అమ్మాయినే చూసి నచ్చిందని పెళ్ళి చేసుకున్నాడు చూడండి మొదట చూసినప్పుడు ఆమె యవ్వనం సరిగ్గా వికసించి ఉండదు. ఆ తర్వాత చూసినప్పుడు ఆమె యవ్వనం వికసించిన పూవులా ఉంది. అందుకే అతను ఇష్టపడి చేసుకుని ఉంటాడు."

"కాని నేనుమాత్రం అతన్ని చేసుకోవాలని అనుకోవడం లేదు."

"మరెవరైనా ఉన్నారా మీ అభిమానాన్ని అనురాగాన్ని చూరగొన్నవారు?" అతని మాటకి సమాధానం చెప్పలేదు. తలవంచుకుని, కాలి వ్రేళ్ళను చూస్తుండిపోయింది.

చెప్పడం ఇష్టంలేకపోతే పోనీండి, కాని నా సహాయం ఎప్పుడు కావాలన్నా మీకు ఆనందంగా అందించగలవాడిని. విష్ యు గుడ్‌లక్" అతను లేచాడు ఇక వెళ్ళిపోదాము అన్నట్లు.

అనూరాధ ఇంటికి వెళ్ళేసరికి తల్లి వచ్చి ఉంది. అనూరాధను గుమ్మంలో దిగబెట్టి లోపలికి రమ్మన్నా వినకుండా వెళ్ళిపోయాడు జగదీష్.

అంత అకస్మాత్తుగా తల్లిని చూసేసరికి అనూరాధ ఖంగారుపడింది. "నేనే రావాలనుకుంటున్నాను రెండు మూడు రోజుల్లో" అంది తల్లి ప్రక్కన కూర్చుంటూ.

తమ ఇంటిదగ్గరవాళ్ళు శ్రీశైలం వెళ్తుంటే వాళ్ళతో బైలుదేరి శ్రీశైలము, మహానంది, మంత్రాలయం చూసి వాళ్ళు అటు వెళ్ళిపోయారట, తను ఇటువచ్చిందిట ఎలాగూ ఇంత దూరం వచ్చానుకదా అందరినీ చూసినట్లు ఉంటుందని.

పూళ్ళో అందరి కబురు, వగైరా మాట్లాడుకుంటూ చాలా ప్రొద్దుపోయే వరకు కూర్చున్నారు.

తను మంచి సంబంధం చూశానని, రాధకు, అతనికి ఈడూ జోడు చక్కగా సరిపోతుందని చెప్పి, రేపు నిన్ను తీసుకెళ్ళి అబ్బాయిని, అతని తల్లిని చూపిస్తాను అన్నాడు భాస్కర్.

"నీకు నచ్చితే నాకూ నచ్చినట్లేరా అబ్బాయ్, ఇచ్చి పుచ్చుకోవడాలు అన్నీ నువ్వే మాట్లాడేయ్. మళ్ళీ నా ప్రేలెందుకు అందులో" అంది దర్పం నవ్వుతూ.

"అబ్బాయిని నువ్వు కూడా ఒకసారి చూసేస్తే తర్వాత మిగతావి చూసుకోవచ్చు పిన్నీ."

అలాగే వెళ్ళి చూద్దాములే అందావిడ.

ఇది మరొకటూ లేక అతనేనా అనే సందేహం తలెత్తింది అనూరాధలో. అయినా అతను కానప్పుడు ఎవరైతేనేంలే అనే నిర్లిప్తత మనసులో చోటు చేసుకోగా, తనకేమీ పట్టనట్లుగా ఉండిపోయింది.

అందరి భోజనాలు అయి మంచా లెక్కేసరికి పదకొండయ్యింది.

ఉదయం కాఫీ, టిఫిన్‌లు పూర్తిచేశాక పిన్నిని



తీసుకుని వెళ్ళిపోయాడు భాస్కర్. మనోరమతో మాట్లాడుతూ, పిల్లలతో ఆడుతూ కాలక్షేపం చేస్తున్నా అనూరాధ మనసు మధ్య మధ్య తల్లి చూడబోయిన సంబంధం గురించే ఆలోచిస్తున్నది. అతను ఎలా ఉంటాడో? చేసే ఉద్యోగం ఎటువంటిదో, అతని అభిప్రాయాలు, తన అభిప్రాయాలు కలుస్తాయో లేదో అని.

ప్రొద్దున్ననగా వెళ్ళిన వాళ్ళు సాయంత్రానికి వాడిన ముఖాలతో వచ్చారింటికి. వాళ్ళ ముఖాలను చూసి జరిగింది వూహించుకుంది. బహుశా ఈ సంబంధం కుదిరి ఉండదు. అందుకే అన్నయ్య, అమ్మ ముఖాలు అలా ఉన్నాయి అని.

"అతన్ని చూశారా పిన్నిగారు, నచ్చాడటనా? అన్నీ మాట్లాడేరా" ఆతృతగా అడిగింది మనోరమ.

"ఆ అతన్ని చూశాము హాస్పిటల్లో" అన్నాడు భాస్కర్ నీరసంగా.

"హాస్పిటల్లో చూశారా? అదేం? అతనికేమయ్యింది.

రాత్రి ఇంటికెళ్తుంటే వెనకనుంచి స్కూటర్ గుద్దేసిందిట, రాత్రినుంచి స్పృహలేదట. మధ్యాహ్నానికి తెలివచ్చింది. ఈరోజు గడిస్తే గాని ఏ సంగతి చెప్పలేమన్నారు డాక్టర్లు. ఆ తల్లి అదృష్టం, రాబోయే భార్య అదృష్టం ఎలా ఉందో గాని, ఆ తల్లి ఒకటే ఏడుపు, ఆవిడ ఏడుపు చూడలేకపోయాను. కుర్రాడు చాల బుద్ధిమంతుడమ్మా. అతనికి రాశాల్సిన విపత్తు కాదు అంటున్నారు ఆ వీధిలో అంతా. మనం అదృష్టవంతులం. ఈ సంబంధం ఖాయం చేసుకున్నాక ఈ ప్రమాదం జరిగితే ఏం చేసేవాళ్ళం. ఇదీ ఒకందుకు మంచిదేను అంది రత్నం. ఆవిడది తల్లి హృదయం, కూతురు జీవితం సుఖంగా ఉండాలని కోరుకోవడంలో ఆవిడ తప్పులేదుకదా.

"రాత్రి జగదీష్‌ని ఇక్కడే ఆపితే ఈ దుర్ఘటన జరిగేది కాదేమో" మనోరమ దిగులుగా అంది.

"జగదీష్‌కా యాక్సిడెంటవ్వడం"— పిచ్చిదానిలా చూడ సాగింది అనూరాధ. ఇంకా ఎవరో అనుకుంది తను.

"వదినా! మనం వెళ్ళి చూద్దామా?" అంది మనోరమవైపు చూస్తూ.

"నీ ఇష్టం. వెళ్దామంటే నేను రెడీ."

"నువ్వెందుకే అక్కడికి!" వారించబోయింది రత్నం.

"ఊహూ, నేను వెళ్తానమ్మా" అతని కా స్థితి కలగడానికి తనే కారకురాలు. తను అతన్ని చేసుకోవడానికి తిరస్కరించింది. ఆ దిగులు మనసులో పెట్టుకునే అలా రోడ్డు మధ్య నడిచి వెళ్తుండవచ్చు.

అతన్ని చేర్పించిన నర్సింగ్‌హోమ్ పేరు, అది ఎక్కడ ఉన్నది, ఏ బస్సు ఎక్కితే అక్కడికి చేరుకునేది అన్నీ వివరంగా చెప్పాడు భాస్కర్.

వాళ్ళకి అన్నాలుపెట్టి మనోరమ, అనూరాధ బైలుదేరారు. అతను క్షేమంగా ఉండాలి భగవాన్ అని మనసులో పదే పదే కోరుకోసాగింది అనూరాధ.

వాళ్ళు వెళ్ళేసరికి అంతకుముందే వెళ్ళిందిట జగదీష్ తల్లి ఇంటికి. మనోరమ, నర్సుని అడిగితే ఆమె చెప్పి వాళ్ళని జగదీష్ ఉన్న రూమ్‌కు తీసుకెళ్ళి "నాలుగ్గంటలకు స్పృహ వచ్చింది, డాక్టరుగారు ఇంజక్షన్ ఇచ్చారు. మీరు ఆయన్ని ఎక్కువగా మాట్లాడించకండి" అని హెచ్చరించి బైటకు వెళ్ళిపోయింది.

జగదీష్ పడుకుని ఉన్నాడు. తలమీద, ముఖం మీద గాయాలు లేవు. బహుశా వంటిమీదగాని ఉన్నవేమో. కంఠం వరకు తెల్లటి దుప్పటి కప్పారు.

మనోరమ అతని దగ్గరగా వెళ్ళి నుదుటిమీద చేయివేసి నిమురుతూ "జగదీష్" అని పిలిచింది నెమ్మదిగా.

రెండో పిలుపుకి కళ్ళు విప్పి ఎవరన్నట్లు చూశాడు.

"నేను మనోరమని గుర్తుపట్టావా నన్ను?" అడిగింది. కాస్సేపు పరకాయించి చూసిన తర్వాత గుర్తు పట్టేను అన్నట్లు తలవూపాడు. ఏదో అడగాలి అన్నట్లు పెదవి కదిపేడు కాని మాట్లాడలేదు.

"వంట్లో ఎట్లా ఉంది? మాట్లాడగలవా?"

"వళ్ళంతా విరగొట్టినట్లుగా బాధగా ఉంది. కాని మీరు...ఆమె..." తడబడుతూ ఆగిపోయాడు అతను.

అతను అనూరాధ గురించి అడుగుతున్నాడేమో అనుకుంది మనోరమ. అనూరాధను తనే గుమ్మం దగ్గర నిలబెట్టి 'నేను పిలిచినప్పుడు రా' అంది.

"అనూరాధను పిలిపించమంటారా?

"అవును. అహ వద్దు. తనురాదు. నేనంటే తనకు ఇష్టంలేదుకదా ఎందుకొస్తుంది, రాదు" అన్నాడు ఆగి ఆగి.

"నేను పిలిపిస్తాను కదా. తప్పకుండా వస్తుంది. ఏం కబురు చేయనా?"

"మీ ఇష్టం అతను కళ్ళుమూసుకున్నాడు" బాధగా.

అనురాధ అడుగులో అడుగు వేస్తూ నెమ్మదిగా వచ్చి మనోరమ ప్రక్కన నిల్చింది. అతను ఏమంటాడో విను, నేను గుమ్మంబైట ఉంటాను అన్నట్లు సైగచేసి తను తప్పుకుంది అక్కడనుంచి నెమ్మదిగా మనోరమ.

అక్కడ మనోరమే ఉన్నదనుకున్న జగదీష్ కళ్ళు తెరవకుండానే "అనూరాధను నేను మనస్ఫూర్తిగా ప్రేమించాను, పెళ్ళి చేసుకోమని సిగ్గువిడిచి అర్థించాను. కాని నన్ను తిరస్కరించింది మీ అనూరాధ. వింటున్నారా నామాటలు?" ఎంతకీ మనోరమ గొంతు వినిపించకపోయేసరికి అక్కడ తను లేదా అనే సందేహంతో చటుక్కున కళ్ళు తెరిచాడు జగదీష్, మనోరమ స్థానంలో ఆమెకు బదులుగా అనూరాధ నిల్చుని కనిపించేసరికి సంభ్రమాశ్చర్యాలతో 'మీరా!" అన్నాడు. తన కళ్ళను తనే నమ్మలేనట్లు.

"అవును నేనే. ఏం నమ్మకము కలగడంలేదా" అంది అనూరాధ అతని గుండెమీద చేయివేసి నిమురుతూ.

"ఇప్పుడు కలిగింది, అయిదారేళ్ళ క్రితం పెళ్ళిచూపుల పేరుతో వచ్చి నీ మనసు నొప్పించాను. ఆ కోపం మనసులో పెట్టుకునే నిన్న నేను అడిగినప్పుడు నన్ను తిరస్కరించావని, మీ అమ్మగారిని చూసిన తర్వాతే నీవు వలాన అని గుర్తు పట్టగలిగాను. ఎప్పుడో జరిగిన సంఘటనకు ఇప్పుడు నీవు ద్వేషం చూపించావని గ్రహించి చాల బాధపడ్డాను. నిన్ను ఎలా ప్రసన్నురాలిని చేసుకోవాలా అని ఆలోచిస్తున్నాను." అతను అనూరాధ చేతిమీద తన చేయివేసి అదుముతూ మధురంగా నవ్వాడు.

"అమ్మని చూసి గుర్తుపట్టేరా? మాకు ఇప్పుడే కథగా స్ఫురణ వచ్చింది. మరి అన్నయ్య కూడా అలాగే చెప్పాడేమిటి?" అనూరాధ అతని వైపు అయోమయంగా చూడసాగింది.

"అలా చెప్పి నిన్ను ఇక్కడకు పంపిస్తానని చెప్పారు మీ బ్రదర్ నాకు స్కూటర్ ఏక్సిడెంటవ్వడం నిజమే గాని బలమైన దెబ్బలేమీ తగల్లేదు. కాలికి చిన్న దెబ్బ తగిలింది అంతే. నాకు దెబ్బ తగిలినట్లు తెలిస్తే నీ ప్రవర్తన ఎట్లా ఉంటుందో తెలుసుకోవాలని మీ అన్నయ్య ఆడిన నాటకం ఇది. ఉదయం మీ అమ్మగారు, మా అమ్మగారు కలిసి మన పెళ్ళి నిర్ణయం చేశారు. కాని నేనే అభ్యంతరం చెప్పాను. నేనంటే అనూరాధకు ఇష్టంలేదు. తన కిష్టంలేకుండా ఈ పెళ్ళి జరగడానికి వీల్లేదు అని.

తనని ఒప్పించే బాధ్యత నాది అన్నారు మీ అన్నయ్య.

"అలా మీరు బలవంతంగా ఒప్పిస్తే కాదు. తనంతట తను ఆరాటపడుతూ నాకోసం పరుగెత్తుకొస్తేనే తనకి నేనంటే ప్రేమ అని నమ్మకం కలుగుతుంది నాకు అన్నాను.

"మా అనూని అలా పరుగెత్తుకొచ్చేలా చేస్తాను కాని, నీవు మాత్రం నేను చెప్పినట్లు కాస్సేపు బెడ్‌మీద పడుకోవాలి అని అన్నీ ఏర్పాటులు చేసి మరీ వచ్చారు మీ అన్నయ్య అక్కడకు." జగదీష్ నవ్వుతూ లేచి కూర్చున్నాడు.

అంతా విన్న అనూరాధకు మొదట కోపం పొంగుకొచ్చింది, తర్వాత నవ్వూ వచ్చింది. "నా మనసు తెలుసుకోవడంకోసం ఇంత నాటకమాడాలా? నేనెంత హడలిపోయానో తెలుసా?" అంత చిరుకోపంతో.

"అలా నటించబట్టే నీ మనసు తెలిసింది. లేకపోతే అమ్మమాట తీయలేక నన్ను చేసుకున్నావేమో అనే భావంతో నిత్యశంకితుడనయ్యేవాడిని. నేను బాధపడేవాడిని, నిన్ను బాధించేవాడిని. ఇప్పుడు చూడు నా మనసు ఎంతో తేలిగ్గా ఆనందంగా, ఈ ప్రపంచమంతా ఎంతో అందంగా, ఆహ్లాదకరంగా ఉంది." ఆమె నడుం చుట్టూ చేయివేసి దగ్గరగా లాక్కోబోయాడు.

"అదిగో మా వదిన" కళ్ళతోనే గదిమి దూరం జరిగి నిల్చుంది అనూరాధ. వాళ్ళ మాటలన్నీ విన్న మనోరమ నవ్వుతూ లోపలికి వచ్చింది.

*